


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 204 | గురువారం 30- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## కెమెరా యాంగిల్ కాదు, హృదయం యాంగిల్ మార్చండి: ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురక



## పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ



రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపీలు

ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ

పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు

యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు



# పేపర్ లీకులపై ఉక్కుపాదం

పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు 2026కు లోక్‌సభ ఆమోదం

పరీక్షల అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా

ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు.. మూడు నెలల్లోగా తీర్పునకు నిబంధన

నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు, మంత్రి రాజీనామా నేపథ్యంలో ఈ పరిణామం

పరీక్షల వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన పరీక్షల పేపర్ లీకేజీలు, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు–2026'కు లోక్‌సభ బుధవారం ఆమోదముద్ర వేసింది. రెండు రోజుల పాటు వాడివేడిగా సాగిన చర్చల అనంతరం వాయిస్ ఓటు ద్వారా ఈ కీలక బిల్లును సభ ఆమోదించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 2024 నాటి చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించిన ఈ కొత్త బిల్లులో అత్యంత కఠినమైన నిబంధనలను చేర్చారు. దీని ప్రకారం పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే దోషులకు గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేగాక దోషుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుంది. ఈ తరహా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుంది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టం తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

## నల్లమలలో పులి గాండ్రింపు శాశ్వతం చేస్తాం



పులుల దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందన

తూర్పు కనుమల్లోకి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి నాలుగు ఆడ పులులు

నాగార్జునసాగర్ రిజర్వ్‌లో వేట నిరోధక శిబిరాలు 150కి పెంపు

గిరిజన యువతకు 800 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటన

పులుల సంరక్షణలో ఏపీని ఆదర్శంగా నిలుపుతామన్న డిప్యూటీ సీఎం

అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ప్రకటనలు చేశారు. నల్లమల అడవుల్లో పులి గాండ్రింపును శాశ్వతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం

"క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

తూర్పు కనుమల్లోని ఉబ్బలమడుగు జలపాతం ప్రాంతంలో గుర్తించిన కొత్త వృక్ష జాతి



## రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత నష్టపెట్టొద్దు

మంత్రి అచ్చెన్నాయుడు



# నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది

అందులో చేరిన వారంతా నేర చరితులే

సాక్ష్యాలను తారుమారు చేసిన వ్యక్తికి పరామర్శలా

ఏం మెజేస్ ఇద్దామని పరామర్శలకు వెళతారు

జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



## భూకబ్జా కేసు..

## పోలీసు విచారణకు హాజరైన తమ్మినేని



రూ. 4 కోట్ల విలువైన భూకబ్జా కేసులో విచారణకు హాజరు

శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు

బెయిల్ రాకపోవడంతో పరారీలోనే ఉన్న తమ్మినేని కుమారుడు

రూ. 4 కోట్ల విలువైన భూకబ్జా కేసులో మాజీ స్పీకర్, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన పోలీసుల ముందు విచారణకు రాగా, అధికారులు ఆయనను సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే... బతికున్న భూ యజమానిని చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, ఒడిశాకు చెందిన ఒక మహిళను ఏకైక వారసురాలిగా తెరపైకి తెచ్చి కబ్జాకు కుట్ర పన్నిన వ్యవహారంలో తమ్మినేని సీతారాం (ఏ6), ఆయన భార్య వాణిశ్రీ (ఏ7), కొడుకు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగ్

## రాయలసీమకు.. టాటా వెలుగు

రాయలసీమలో టాటా పవర్ భారీ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు

రూ.5,350 కోట్ల పెట్టుబడితో 800 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు

పత్తికొండలో రేపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్

పరిశ్రమల విద్యుత్ అవసరాలు తీర్చడమే ప్రధాన లక్ష్యం

నిర్మాణ దశలో సుమారు 4,000 మందికి ఉపాధి అవకాశాలు



రూ.5,350 కోట్లతో టాటా పవర్ ప్లాంట్లు

## పని మాది.. ప్రచారం చంద్రబాబుది



భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ తన ఖాతాలోకి వేసుకునేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారన్న జగన్

విమానాశ్రయానికి సంబంధించిన అన్ని పనులు తమ హయాంలోనే జరిగాయని వ్యాఖ్య

2026 నాటికి విమాన రాకపోకలు మొదలవుతాయని అప్పుడే ప్రకటించామన్న జగన్

భోగాపురం విమానాశ్రయాన్ని తన ఖాతాలో వేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దొంగ దారులు వెతుకుతున్నారని, కిరీటం వేసుకోవడంలో ఆయన చూపే శ్రద్ధ అభివృద్ధిలో చూపరని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో

## మేమేమైనా అంటరానివాళ్లమా?

తన పక్కన కూర్చున్నందుకు బొండా ఉమాకు నోటీసులు ఇచ్చారంటూ అంబటి ఫైర్

పార్టీలు వేరైనా కాపు కార్యక్రమాల్లో నేతలు కలవడం సహజమని వ్యాఖ్య

వయసు పెరుగుతున్న కొద్దీ చంద్రబాబుకు బుద్ధి తగ్గుతోందని విమర్శ

ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభలో తన పక్కన కూర్చున్నందుకు టీడీపీ నేత బొండా ఉమాకు ఆ పార్టీ అధిష్ఠానం

### చంద్రబాబుపై అంబటి ఫైర్



# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే దిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆర్ఎస్ఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇ కపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మూర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు.బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పబ్లిక్ నోటీస్.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా

**B. Kotappa naiduS/OB.NagannaH-NO-201/32 (Sakunala ) village Orvakal (mandal) Kurnool (dist) 20–07–2026** నేను జిరాక్స్ కాపీల కోసం నందికొట్కూర్ ఆర్టీసీ బస్టాండ్ నుండి మా అన్నయ్య ఇంటికి వెళ్తుండగా అసలు రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రమాదవశాత్తు పోగొట్టుకున్నాను నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ **SRO** జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ **98/2007** మరియు **1264/2017** గల రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికైనా దొరికిన యడల ఈ కింది అడ్రస్ కు మరియు మొబైల్ నెం : **9000820082** కు సంప్రదించి అంద చేయగలరు మరియు దీనిపై జరుగు క్రయవిక్రయాలు చెల్లనిరవని తెలియజేయడమైనది.

## నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది

వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కానీ వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ అధినేత ఉన్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వారు చర్చించారు. శ్రీకాకుళం జైలులో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజును గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించనున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. వ్యవస్థల నిర్మాణం చేసే వాళ్లు చట్టాలను గౌరవిస్తూ వాటికి లోబడి నడుచుకుంటారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కానీ గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదన్నారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలి చేద్దామనుకున్న వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తారంటూ వైసీపీ అధినేత తీరును ఎండగట్టారు. గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం అతడిని ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదని అన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీదని ఆయన అభివర్ణించారు. నేరాల నియంత్రణకు 2014–19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే 2019–24 మధ్య వాటికి మెయింటెనెన్స్ లేకపోవడంతో అవి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే.. వాటన్నింటినీ పునరుద్ధరించటంతో నేరస్తుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే.. దానిని హత్యగా చిత్రీకరించి రాజకీయంగా ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సీసీ టీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోక ముడిచారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి.. దానిని ఎదుటి వారిపై రుద్దాలని చూస్తారని వ్యాఖ్యానించారు. ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్తుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

నీట్ అక్రమాలు, ఇతర పరీక్షల్లో అవకతవకాలపైన జులై 20న 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలో 'సంసద్ చలో' పేరిట వందలాది మంది విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. ఈ ఆందోళన హింసాత్మకంగా మారడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జులై 25న తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజకీయ ఒత్తిడి, దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చట్టాన్ని తీసుకురావడం గమనార్హం.

## నల్లమలలో పులి గాండ్రింపు శాశ్వతం చేస్తాం

పులుల సంరక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవానికి చారిత్రక అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన స్పందిస్తూ.. జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని అన్నారు. పులులను కాపాడుకోవడం అంటే అడవులను, జలవనరులను, భావితరాల వారసత్వాన్ని కాపాడుకోవడమేనని పేర్కొన్నారు. తూర్పు కనుమల ప్రాంతంలో పులుల సంఖ్యను, జన్యు వైవిధ్యాన్ని పెంచేందుకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల నుంచి నాలుగు ఆడ పులులను రాష్ట్రానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలిపిందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇందుకు సహకరించిన కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది రాష్ట్ర పులుల సంరక్షణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అభివర్ణించారు. పులుల సంరక్షణ చర్యలను మరింత బలోపేతం చేసేందుకు దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్ అయిన నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్ టీఆర్) పరిధిలో వేట నిరోధక శిబిరాల సంఖ్యను 89 నుంచి 150కి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీని ద్వారా నిఘా వ్యవస్థ పటిష్ఠం కావడంతో పాటు, సుమారు 800 మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. రాష్ట్రంలోని ఎన్ఎస్ టీఆర్–శేషాచలం అటవీ ప్రాంతాల్లో ప్రస్తుతం 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నాయని, ఇది ప్రభుత్వ సంరక్షణ చర్యలకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పులుల సంరక్షణకు శాస్త్రీయ పద్ధతులను అమలు చేస్తున్నామని, డ్రోన్లు, కెమెరా ట్రాప్‌లతో నిఘాను పటిష్ఠం చేశామని తెలిపారు. నల్లమల అడవుల్లో గౌర్ (అడవి దున్న) జంతువుల పునఃప్రవేశం, పాపికొండల అటవీ ప్రాంతంలో ఆడ పులుల ప్రవేశం వంటి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, గిరిజన సమాజాలు, పర్యావరణ ప్రేమికులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూకబ్జా కేసు..

నిందితులుగా ఉన్నారు. కేసు నమోదైన వెంటనే ఆముదాలవలసలోని తమ నివాసం నుంచి ప్రైవేట్ వాహనంలో పరారైన తమ్మినేని కుటుంబం కోసం అప్పట్లో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ముందస్తు బెయిల్ కోసం వీరు హైకోర్టును ఆశ్రయించగా... తమ్మినేని సీతారాం, ఆయన భార్య వాణిశ్రీలకు తాత్కాలిక మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరైంది. విచారణకు పూర్తిగా సహకరించాలని, దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని స్పష్టం చేస్తూ, సహకరించకపోతే బెయిల్ రద్దు చేస్తామని కోర్టు హెచ్చరించింది. ప్రధాన బెయిల్ పిటిషన్‌పై విచారణను ఆగస్టు 17కి వాయిదా వేసింది. అయితే, తమ్మినేని తనయుడు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగ్‌కు మాత్రం హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చడంతో ప్రస్తుతం ఆయన పరారీలోనే ఉన్నారు.

## రాయలసీమకు.. టాటావెలుగు

రాయలసీమను పునరుత్పాదక ఇంధన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కర్నూలు, అనంతపురం జిల్లాల్లో టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల భారీ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ రేపు శంకుస్థాపన చేయనున్నారు. కర్నూలు జిల్లా పత్తికొండలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం పెట్టుబడి విలువ రూ.5,350 కోట్లు కావడం గమనార్హం. రాష్ట్రానికి వస్తున్న భారీ పరిశ్రమలకు నిరంతరాయంగా, నాణ్యమైన పునరుత్పాదక ఇంధనాన్ని అందించడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఇటీవల ప్రకటించిన 'ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024'కు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపడుతున్నారు. రాష్ట్రంలోని యుటిలిటీలు, డిస్కమ్‌లు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంలో ఈ ప్లాంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండలో 2,700 ఎకరాల్లో రూ.2,250 కోట్ల వ్యయంతో 400 మెగావాట్ల సోలార్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా అనంతపురం జిల్లా కనేకల్లులో 760 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,500 కోట్ల పెట్టుబడితో 400 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును నిర్మించనున్నారు. అనంతపురంలోని విండ్ ప్రాజెక్టును సుజ్లాన్ సంస్థ సాంకేతిక సహకారంతో టాటా పవర్ అభివృద్ధి చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణ దశలో సుమారు 4,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన 1,100కు పైగా రైతు కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతతో పాటు స్థిరమైన ఆదాయం లభించనుంది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను జాతీయ గ్రిడ్‌కు సమర్థవంతంగా తరలించేందుకు ఇంటర్–స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టీఎస్) కనెక్టివిటీని కూడా సాధించారు. రాష్ట్రంలో 160 గిగావాట్ల స్వచ్ఛమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనకు ఈ ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయని భావిస్తున్నారు.

## పని మాది.. ప్రచారం చంద్రబాబుది


మండిపడ్డారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా వేదికగా జగన్ స్పందిస్తూ... "2019 ఎన్నికలకు సరిగ్గా నెల రోజుల ముందు ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం ఒక శంకుస్థాపన రాయి వేసి ముచ్చట తీర్చుకోవడం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదు. కానీ 2020లో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం నుంచి భూసేకరణ, భద్రతా అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన వరకు ప్రతీదీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రూపుదిద్దుకున్నాయి" అని స్పష్టం చేశారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేసి నిర్వాసితులకు పునరావాసం కల్పించడంతో పాటు నీరు, విద్యుత్, రోడ్ల కనెక్టివిటీ కోసం తమ ప్రభుత్వం ఏకంగా రూ.1200 కోట్లు ఖర్చు చేసిందని జగన్ అన్నారు. కోవిడ్ సంక్షోభం ఎదురైనా రన్‌వే, టెర్మినల్ పనులను వేగవంతం చేసి 2026 నాటికే విమానాల రాకపోకలు మొదలవుతాయని అప్పుడే ప్రకటించామని చెప్పారు. తాము పడ్డ కష్టానికి ఇప్పుడు ఫలాలు అందుతుంటే... ఏమీ చేయని చంద్రబాబు దొంగ క్రెడిట్ కొట్టేసేందుకు శాయశక్తులా తాపత్రయపడుతున్నారని ధ్వజమెత్తారు.

## మేమేమైనా అంటరానివాళ్లమా?

నోటీసులు ఇవ్వడంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విరుచుకుపడ్డారు. పార్టీలు వేరైనా కాపు సామాజికవర్గ కార్యక్రమాల్లో నేతలు కలవడం సహజమని, అంతమాత్రానికే బొండా ఉమా నుంచి వివరణ కోరడం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. తామిద్దరం పక్కపక్కనే కూర్చోవడం అంత పెద్ద తప్పా అని ప్రశ్నించిన అంబటి... తెలుగుదేశంలో ఉన్న కాపులతో తప్ప మిగిలిన కాపు నేతలతో ఎవరూ మాట్లాడకూడదని టీటీడీలో ఏదైనా ప్రత్యేక రూల్ ఉందా? అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. వయసు పెరుగుతున్న కొద్దీ చంద్రబాబుకు బుద్ధి తగ్గుతోందని, తమను అంటరానివారిగా భావిస్తున్నారా? అని నిలదీశారు. కాపు నేతల సభల్లో జనసేన, ఇతర పార్టీల నాయకులు కూడా కలుస్తుంటారని, అంతమాత్రాన అది తప్పైపోతుందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వర్షాల్లేక, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. వాటిపై దృష్టి పెట్టకుండా తన పక్కన బొండా ఉమా కూర్చోవడాన్నే చంద్రబాబు పెద్ద సమస్యగా మార్చారని అంబటి ఎద్దేవా చేశారు. ప్రత్యర్థి పార్టీల నేతలతో వేదికలు పంచుకోకూడదనే నెపంతో కాపు ఐక్యతను, నేతల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పిల్లలలో పుట్టుకతో వచ్చే వ్యాధులు లోపాలు లోపాలు ముందస్తుగా గుర్తించి సకాలంలో ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ 29 జులై నంది పత్రిక** రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం( ఆర్ బి ఎస్ కె)పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు మరియు ఎదుగుదల లోపాలను ముందస్తుగా గుర్తించి, సకాలంలో ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వైద్య శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృ సంరక్షణ కార్యక్రమం & జనని సురక్ష యోజన జె ఎస్ వై / జనని శిశు సురక్ష కార్యక్రమం( జె ఎస్ ఎస్ కె): గర్భిణీ స్త్రీలకు మరియు పుట్టబోయే శిశువుకు సంపూర్ణ రక్షణ కల్పించేలా, ప్రభుత్వ ఆసుపత్రులలో సురక్షిత ప్రసవాలు( డెలివరీ )జరిగేలా చూడాలని, అలాగే ప్రసూతి సేవలను మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ & ఐ స్క్రీనింగ్ (కంటి వెలుగు తరహా కార్యక్రమాలు): పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఓపి& ఐపి మెరుగుదల: ఆసుపత్రులకు వచ్చే ఔట్ పేషెంట్స్ (ఓపి) మరియు ఇన్ పేషెంట్స్( ఐపి) కు మెరుగైన సేవలు అందుబాటులో ఉండేలా, ఆసుపత్రులలో మౌలిక వసతులు మరియు మందుల లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.



## అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం

తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి చెందిన మొక్కకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. యూఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టారు. ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలోని కంబకం కొండల ప్రాంతం ఈ మొక్కకు సహజ ఆవాసంగా ఉండటంతో, ఆ ప్రాంత పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఈ పేరును ఖరారు చేశారు. అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లే ఆకులు కలిగిన ఈ మొక్క ప్రత్యేకతలు పవన్ కళ్యాణ్ ని ఆకట్టుకున్నాయి. ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి. చలపతిరావు తన పరిశోధనా సహచరులతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర పరిశోధనల సందర్భంగా ఈ కొత్త జాతి మొక్కను గుర్తించారు. శాస్త్రీయ పరిశీలనల్లో, సమీప సంబంధిత జాతి అయిన క్రోటన్ అరోమాటికస్ తో పోలిస్తే ఈ మొక్క ప్రత్యేకమైన నిర్మాణం, పునరుత్పత్తి లక్షణాలను కలిగి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవ వైవిధ్య సంపదను ప్రతిబింబించడమే కాకుండా, ఆ ప్రాంతంలో మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనల ఆవశ్యకతను చాటింది. అత్యంత పరిమిత ప్రాంతంలో మాత్రమే కనిపించడం, సహజ ఆవాసాలపై పెరుగుతున్న ముప్పు క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్ జాతిని అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా పరిశోధకులు గుర్తించారు. ఈ శాస్త్రీయ ఆవిష్కరణలు జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర సహజ వారసత్వ సంపద సంరక్షణ పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

## రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మిత్రపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయకుడిగా రైతుల శ్రేయస్సు కోరుకోవడం ప్రధాన లక్షణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు మేలు చేసే సహేతుకమైన, నిర్మాణాత్మకమైన సలహాలను ఏ రాజకీయ పార్టీ నుంచి వచ్చినా ప్రభుత్వం తప్పకుండా స్వాగతిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల సమస్యలపై సక్రమంగా స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని హితవు పలికారు.పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకున్నది తెదేపా, కూటమి ప్రభుత్వాలేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 2014–15లో తొలిసారిగా ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 చొప్పున ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తించి గతంలో హెచ్‌డీ బర్లీ పొగాకును 25 మిలియన్ కేజీల మేర రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని మంత్రి తెలిపారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.ప్రస్తుతం అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, బ్రెజిల్, టాంజానియా వంటి దేశాల నుంచి తక్కువ ధరలకు పొగాకు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చెన్నాయుడు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, మరోవైపు పొగాకు వ్యాపారులు, కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం చేసిన ప్రయత్నం సఫలీకృతమైందని చెప్పారు.ఎన్ని ఆర్థికపరమైన ఒత్తిళ్లు, ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రాన్ని ఒప్పించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పొగాకు రైతులకు కేజీకి రూ.20 చొప్పున సాయం అందించేలా చర్యలు చేపట్టాం. 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశాం. అతి కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి టొబాకో బోర్డు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ రైతుల సమస్యలను సమీక్షిస్తూ, ప్రత్యేకంగా దృష్టి సారించి తగిన ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే రైతులకు రూ.188 కోట్ల సాయం అందించే స్థాయికి చేరుకున్నామని స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకుంటుంటే జగన్‌మోహన్ రెడ్డికి ఇవేవీ కనిపించడం లేదా? అని మంత్రి ప్రశ్నించారు. నెగిటివ్ స్టేట్‌మెంట్ల ద్వారా మార్కెట్‌ను ప్రభావితం చేసి, రైతుల్లో ఆందోళన పెంచేలా వ్యవహరించడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని అన్నారు. తన వ్యాఖ్యల వల్ల రైతులు మరింత డిస్ట్రెస్‌లోకి వెళ్లే ప్రమాదం ఉందని, కనీసం ఆ విషయమైనా జగన్‌మోహన్ రెడ్డి ఆలోచించాలని సూచించారు.రైతులకు మంచి చేసే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని, అంతే తప్ప రైతులను మరింత ముంచేలా నెగిటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. జగన్‌మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయాలి.. రైతులను మరింత నష్టాల్లోకి నెట్టేలా చేసే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలి అని మంత్రి సూచించారు.

# విద్యార్థులకు కెరీర్ ఎంప్లాయ్మెంట్ స్కిల్స్ అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. జూలై 29 . (నంది పత్రిక ):**శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి), నంద్యాల, కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యాలయం, నంద్యాల సహకారంతో బెయోండ్ డిగ్రీ కెరీర్ అండ్ ఎంప్లోయమెంట్ హనిఅశ్రీశ్రీంఅ" అనే అవగాహన కార్యక్రమం కళాశాల సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ నైపుణ్యాలు, ప్రభుత్వ ఉపాధి సేవలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీన్ కెరీర్ డెవలప్మెంట్ సెల్ డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, "ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ ఒక్కటే సరిపోదు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, సమస్య పరిష్కార సామర్థ్యం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు వంటి ఉపాధి నైపుణ్యాలను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలి. కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది" అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, "విద్యార్థులు విద్యతో పాటు ఉద్యోగ మార్కెట్కు అవసరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి.ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు పరస్పర సహకారంతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, మెరుగైన కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తాయి. ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని" ఆకాంక్షించారు. ప్రధాన వక్త జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి సోమ శివారెడ్డి మాట్లాడుతూ,




"ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేందుకు నేషనల్ కెరీర్ సర్వీస్, జాబ్ మేళాలు, అప్రెంటిస్షిప్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వంటి అనేక అవకాశాలను అందిస్తోంది.విద్యార్థులు తమ అర్హతలను నమోదు చేసుకొని, ప్రభుత్వ ఉపాధి సేవలను వినియోగించుకోవాలి. నిరంతర అభ్యాసం, నైపుణ్యాభివృద్ధి, సానుకూల దృక్పథం ఉద్యోగ విజయానికి కీలకం" అని వివరించారు.జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, "స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించడం మా ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ ప్రోగ్రామ్లు, సర్టిఫికేషన్ కోర్సులు, ఉద్యోగ శిక్షణలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవాలి" అని సూచించారు.కార్యక్రమానికి డా. పి. సురేంద్ర బాబు, కోఆర్డినేటర్, కెరీర్ డెవలప్మెంట్ సెల్ స్వాగతం పలికారు. అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

## ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు

వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు – రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు – మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు చెక్ – రూ.10 లక్షల లోపు విలువైన భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100 – వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఎఫ్ఎంసీ తప్పనిసరి – ఆంధ్రప్రదేశ్లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామమాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించిన సర్కార్, తాజాగా మరో కీలక ముందడుగు వేసింది.

# శీతల గంగమ్మ జాతరకు పటిష్టమైన పందోబస్తు...



**నంది ప్రతినిధి, జూలై 29, కడప జిల్లా..** శీతల గంగమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బుధవారం మరియు గురువారం జరిగే శీతల గంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనం కలిగే విధంగా తగు ఏర్పాట్లు పరిశీలిస్తున్నామని గురువారం సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శనం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు సిద్ధవటం ఎస్ఐ హారిక స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# నిజమైన కామెడీ జాతి రత్నాలు వైసీపీ ఎంపీలు.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**న్యూ ఢిల్లీ . జూలై 29 . (నంది పత్రిక ):**నిజమైన కామెడీ జాతి రత్నాలు వైసీపీ ఎంపీలు అని, వాళ్లని చూసే సినిమా తీశారేమో అనిపిస్తుందని, వైసిపి ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వాళ్ళు, టీచర్లను మద్యం షాపుల దగ్గర కాపలా పెట్టిన వైసీపీ వాళ్ళు ఈరోజు నారా లోకేష్ గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని, ఎప్పుడు శవాలు దొరుకుతాయా ఎప్పుడు శవయాత్రలు చేద్దామా అని చూసే మీకు మేము చేస్తున్న అభివృద్ధి ఏమి కనిపిస్తుందిలే అంటూ, పేపర్ లీకేజీ బిల్లుపై వైసీపీ ఎంపీలు పారిపోతున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ



ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరిఅన్నారు.బుధవారం భారత పార్లమెంట్లో వైసీపీ ఎంపీలు వైఖరిని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్రంగా తప్పుపట్టారు.

పేపర్ల లీకేజీని అరికట్టే అత్యంత కీలకమైన బిల్లుపై సభలో మాట్లాడాలని కోరితే, వైసీపీ ఎంపీలు ఆ విషయాన్ని వదిలేసి తప్పించుకునే ధోరణితో ఇతర అంశాలపై మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా జంతర్మాంతర్ వద్ద వివిధ పార్టీల ఎంపీలు నిరసనలకు మద్దతు తెలిపినప్పటికీ, వైసీపీ ఎంపీలు మాత్రం ఎందుకు మద్దతు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఏపీలో ఆందోళనలు చేస్తున్న వైసీపీ నేతలు కేవలం రాజకీయ నిరుద్యోగులుగా మారారని, ప్రజల సమస్యల కంటే వారి స్వార్థ రాజకీయాలే వారికి ముఖ్యమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో, పార్లమెంట్ బయట మీడియాతో ఎద్దేవా చేశారు.

# మిత్ర హోమియో హాస్పిటల్.. అందరికీ అందుబాటులో: కామనూరు శ్రీనివాసులురెడ్డి



**కడప:** గత కొన్ని సంవత్సరాలుగా కడప నగరంలోని విజయ టవర్ క్లాక్ ఎదురుగా ప్రజల విశ్వాసంతో, ఆదరాభిమానాలతో వైద్య సేవలు అందిస్తున్న 'మిత్ర హోమియో హాస్పిటల్' మరియు 'మిత్ర యోగా సెంటర్' లను మరింత విస్తృతమైన, సౌకర్యవంతమైన వాతావరణంలోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం (జులై 29) ఉదయం 8:00 గంటలకు ఘనంగా నిర్వహించబడింది. ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మారుతీ నగర్లోని ప్రెస్ క్లబ్ లైన్, ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ నూతన ప్రాంగణాన్ని ప్రముఖులు కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం (జూవీ) జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. మిత్ర హోమియో హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటులో ఉండేలా అందిస్తుండటం అభినందనీయమన్నారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రారంభోత్సవ వేడుకకు విచ్చేసిన ఆత్మీయులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సుభాష్, ఏపీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ శివ శంకర్ రెడ్డి తదితర ప్రముఖులు, పలువురు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కృతజ్ఞతలు చెప్పుకునే రోజు గురు పౌర్ణిమ



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 29 :** గురు పౌర్ణమి సందర్భంగా బండి ఆత్మకూరులో బుధవారం సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. బాబాను భక్తిశ్రద్ధలతో పూజించి వ్రత భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు పౌర్ణమి గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. మనల్ని మంచిదారిలో నడిపించిన గురువులను కృతజ్ఞతలు చెప్పుకునే రోజుగా పేర్కొంటారు. గురు అంటే చీకటి నుండి వెలుగులోకి తీసుకొని వెళ్లేవాడు. పూర్ణిమ అంటే జ్ఞానంతో మన జీవితాన్ని వెలుగుమయం చేసిన పూజించే కార్యక్రమమే గురుపూర్ణిమ. వేదాలను రాసిన వేద వ్యాసుడు ఈరోజు పుట్టారు కాబట్టి వ్యాస మహర్షి జయంతిని కూడా నిర్వహిస్తారు. ఆయనే అందరి గురువులకు ఆది గురువుగా భావిస్తారు. అందుకే దీన్ని వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు. గురుపౌర్ణిమ నాడే గౌతమ బుద్ధుడు తన శిష్యులకు మొదటి బోధన చేశాడని, మహా శివుడు సప్తఋషులకు యోగం నేర్పిన రోజు కూడా ఇదే రోజు అని పురాణాలు చెబుతాయి. ప్రత్యేకించి సాయిబాబాకు పౌర్ణమి అంటే చాలా ఇష్టం. పౌర్ణమి నాడు ఎవరైతే బాబాను పూజిస్తారు వారి కోరికలు నెరవేరుతాయని బాబా స్వయంగా చెప్పారని భక్తులు పేర్కొంటూ ఉంటారు. పౌర్ణమి చంద్రుడిలా బాబా మనసు కూడా చల్లగా ప్రశాంతంగా ఉంటుందని భక్తులను నమ్ముతారు. బాబాను పూజిస్తే మన జీవితం కూడా పూర్ణంగా సమస్యలు లేకుండా ఉంటుందని భక్తుల విశ్వాసం. ఈ కారణంగానే బండి ఆత్మకూరులో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సాయిబాబా గుడిలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. బాబా చిత్రపటానికి పూలమాలవేసి చిత్రపటాన్ని తీసుకొని మహిళలు ఈ ప్రాంతంలో ఊరేగించారు.



# గురు పౌర్ణమ శుభవేళ...

## శ్రీ శిరిడి సాయిబాబును దర్శించుకున్న రెడ్యం.

### రెడ్యంను సన్మానించిన ఆలయ నిర్వాహకులు.



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 29** మండల కేంద్రం ఖాజీపేటలోని శ్రీ శిరిడి సాయిబాబాను గురు పౌర్ణమ సందర్భంగా బుధవారం ఉదయం వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రెడ్యంకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. శ్రీ శిరిడి సాయి చారిటబుల్ సేవ సమితి వారి ఆహ్వానం మేరకు రెడ్యం హాజరై, పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు రెడ్యంను ఆహ్వానించి, సన్మానించారు.

# ఖాజీపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ప్రపంచ యాత్రికుడు ముత్తు

**నంది పత్రిక ప్రతినిధి ఖాజీపేట జూలై 29** ఖాజీపేట: పర్యావరణ పరిరక్షణ, వృక్షారోపణపై అవగాహన కల్పించేందుకు ప్రపంచ యాత్ర చేపట్టిన తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన ప్రపంచ యాత్రికుడు కె. ముత్తుసెల్వన్ (ముత్తు) బుధవారం ఖాజీపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఖాజీపేట సీఐ సి. వంశీధర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన ప్రపంచ యాత్ర విశేషాలను సీఐ సి. వంశీధర్‌కు వివరించారు. 122 కిలోల బరువున్న ప్రత్యేక సైకిల్‌పై 44 వేల కిలోమీటర్ల ప్రపంచ యాత్ర చేస్తూ, 11,11,111 మొక్కలు నాటే లక్ష్యంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ముత్తు పిలుపునిచ్చారు. ప్రపంచ యాత్రికుడు ముత్తు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని సీఐ సి. వంశీధర్ అభినందించి, ఆయన లక్ష్యం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అసిఫ్ ఖాన్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని ముత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జ్ఞాపికలను పరస్పరం అందించుకుని ఫోటోలు దిగారు.



# వసతి గృహాల్లోకి విద్యార్థి, ప్రజా సంఘాలు, ప్రవేశాన్ని నిషేధించడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య




## - ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్...

రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది..

**అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ..**

రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లోకి కలెక్టర్, పై స్థాయి అధికారులు అనుమతి లేకుండా విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు ప్రవేశించరాదని ఆదేశాలు జారీ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా, వాటిని బయట ప్రపంచానికి తెలియకుండా చేయడానికి ఇలాంటి ఆంక్షలను తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇచ్చిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సంఘటితంగా ఉండే హక్కు, ప్రజా సమస్యలను ప్రశ్నించే హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ వసతి గృహాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పోషకాహారం, భద్రత, సిబ్బంది కొరత వంటి అనేక సమస్యలు ఉన్నాయి. విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, మీడియా సందర్శించడం వల్లే ఈ సమస్యలు వెలుగులోకి వచ్చి పరిష్కారానికి నోచుకుంటున్నాయి. ఇప్పుడు అలాంటి సందర్శనలను నిషేధించడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోంది. వసతి గృహాలు జైళ్లు కావు. అవి విద్యార్థుల అభ్యాసం, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలు. వాటిపై ప్రజా పర్యవేక్షణ ఉండటం సహజం. విద్యార్థుల హక్కులను కాలరాసే ఏ నిర్ణయాన్నీ అయినా ఉపేక్షించేది లేదు... ఈ నిర్ణయం వెనక తీసుకోకపోతే రాష్ట్ర రాజధాని విజయవాడలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళనలు చేపడతామని తెలియజేస్తున్నాము... ఈ కార్యక్రమంలో కడప జిల్లా కమిటీ సభ్యులు జస్వంత్. చరణ్. భాష. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు....



నంది

గురువారం 30 - 07 -2026

# కూటమి ప్రభుత్వం పాడి, కోళ్ల పరిశ్రమ రైతాంగాన్ని ఆదుకోవాలి.

**వై.ఎస్. జగన్ ప్రభుత్వంలో పాడి, కోళ్ళ పరిశ్రమకు మహర్దశ.**
**చంద్రబాబు నాయుడు సర్కార్ లో పశుగణాభివృద్ధికి,కోళ్ల పరిశ్రమాభివృద్ధికి తూట్లు.**
**ఎల్ నినో పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలి.**
**వైఎస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి.**

**కడప నంది పత్రిక ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక శాతం రైతాంగం, వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, గొర్రెలు, మేకలు, పందులపైనే ఆధారపడి జీవనోపాది పొందుతున్నారని కూటమి ప్రభుత్వం ఎల్ నినో పరిస్థితుల్లో శాశ్వత చర్యలు చేపట్టి వారిని ఆదుకోవాలని వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. కడప నగరంలోని వైయస్సార్ సిపి జిల్లా కార్యాలయం లో బుధవారం ఉదయం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ,కోళ్ల పరిశ్రమ,గొర్రెలు,మేకలు, పందులపై ఆధారపడి 42 లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని... లక్షలాదిచిన్న,సన్న కారు రైతులు పాడి పరిశ్రమ వ్యవసాయ అనుభంద ఆదాయ వనరుగా జీవనం సాగిస్తున్నారని, రాష్ట్రం లో సంవత్సరానికి 13.99 మిలియన్ టన్నుల పాల ఉత్పత్తి చేస్తూ దేశంలోని పాలఉత్పత్తి రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉందని,గుడ్ల ఉత్పత్తిలో 1వ స్థానంలో ఉందని ఆయన ఘనాంకాలతో వివరించారు. వై.ఎస్ జగన్ సర్కార్ లో పశు సంపదకు అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రతి గ్రామ సచివాలయ పరిదిలో కొత్త పశు వైద్యశాలల నిర్మాణం చేపట్టి, సిబ్బంది నియామకాలు జరిపించిందన్నారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ సంచార వాహనాల ద్వారా ఆయా గ్రామాలలోని పశు వులకు పశు వైద్యసేవలు విస్తరించి పశు గణాభివృద్ధికి అధిక తోడ్పాటును ఇవ్వడం జరిగిందని తద్వారా జగన్ ప్రభుత్వంలో వారందరికీ మహర్ధశ పట్టిందని ఆయన కీర్తించారు.చంద్రబాబు నాయుడు సర్కార్ లో గ్రామ సచివాలయం పరిదిలోని పశు వైద్యసేవలు,సంచార వాహనాలను పూర్తిగా విస్మరించి పశు వైద్యసేవలను, పశు గణాభివృద్ధికి తూట్లు పొడిచి పాడి పరిశ్రమ,కోళ్ల పరిశ్రమ రైతాంగాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తపరిచారు. ప్రస్తుత సంవత్సరంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో, పూర్తి వర్షాభావ పరిస్థితుల్లో, కరువు కాటకాల వలన పశువులకు పశు గ్రాసం కొరత ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. దీనిని ఆధిగమించేందుకు పాడి పరిశ్రమ,కోళ్ల పరిశ్రమ రైతాశీగాన్ని ఆదుకోవాడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా పశు బ్యాంకులను ప్రతి గ్రామ సచివాలయ పరిదిలో ఒకొక్కటి చొప్పున ఏర్పాటు చేసి పాడి పరిశ్రమ రైతులకు బరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిదంగా సంబందిత పశు వైద్య అధికారుల ద్వారా గ్రామ గ్రామాన రైతాంగానికి అవగాహన కల్పించి పాల దిగుబడిని పెంచే దిశగా రైతాంగానికి ప్రత్యేక సబ్సిడీ లు, ప్రోత్సాహకాలు అందించాలని కూడా ఆయన మరోసారి డిమాండ్ చేశారు.వై.ఎస్.జగన్ ప్రభుత్వంలో పశు బీమాకు అధిక ప్రాధాన్యత కల్పించిందని,నేడు కూటమి ప్రభుత్వం బీమా పథకాన్ని పూర్తిగా విస్మరించిందని దీనిని పునరుద్ధరించి పాడి పరిశ్రమ రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.వై.ఎస్. జగన్ ప్రభుత్వంలో పాల ఉత్పత్తి మాంసం ఉత్పత్తి, కోడి గుడ్ల ఉత్పత్తి లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేడు కూటమి ప్రభుత్యం లో పాడి,కోళ్ల పరిశ్రమ అభివృద్దిలో తిరోగమనంలో సాగుతుందని, రైతాంగానికి సకాలంలో సబ్సిడీ లు, ప్రోత్సహకాలు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున తక్షణం దీనిపై చర్యలు తీసికోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కూటమి సర్కార్ పాడి పరిశ్రమ రైతులకు అధిక దిగుబడిని ఇచ్చే మేలైన గేదెలను ముఖ్యంగా రోజుకు 15 నుండి 20లీటర్ల పాలనిచ్చే ముర్రా, జాఫ్రాబాది,మెహసానా, సుర్తితో పాటు వేడి వాతావరణాన్ని తట్టుకునే స్వబావం మరియి అధిక పాల దిగుబడి నిచ్చే మేలైన రకాలను సబ్సిడీ ల ద్వారా రైతులకు దిగుబడి చేసి అందించి పాడి పరిశ్రమ రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కోళ్ల పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోని మొత్తం గుడ్ల ఉత్పత్తి లో సుమారు 17.85 శాతం ఆక్రమించి వాటాను కలిగి ఉందన్నారు.దీనిని కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా కోళ్ల పరిశ్రమ రైతాంగాన్ని ఆదుకునే దిశగా సబ్సిడీ లు, ప్రోత్సాహకాలు అందించి కోళ్ల పరిశ్రమను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా లేయర్ పారాలు, బ్రాయిలర్ పారాలు, హ్యాచరీలు, ఫీడ్ మిల్లులు, వాక్సిన్ తయారీ,ఎగ్ గ్రీడింగ్, ప్యాకింగ్, కోల్డ్ చైన్ ఎగుమతులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని తద్వారా కోళ్ళ పరిశ్రమ రైతాంగాన్ని ఆదుకునే దిశగా రాష్ట్రప్రభుత్వం తక్షణం చర్యలు తీసికోవాలని రెడ్యం విజ్ఞప్తి చేశారు.




# పులులను కాపాడితేనే ప్రకృతి సమతుల్యత

## అటవీశాఖ అధికారులు

**శ్రీ సాయి భారతి హైస్కూల్‌లో ఘనంగా ప్రపంచ పులుల దినోత్సవం**




**ఒంటిమిట్ట, జూలై 29:** ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతి హైస్కూల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, పులుల ప్రాముఖ్యతపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాట్లాడిన అటవీశాఖ అధికారులు, ప్రకృతిలో జీవవైవిధ్యాన్ని కాపాడడంలో పులులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పులులు అడవుల ఆరోగ్యానికి ప్రతీకలని, పులుల సంఖ్య పెరిగితే అడవులు కూడా సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని వివరించారు. అడవులను విచక్షణారహితంగా నరికివేయడం, వేట, పర్యావరణ కాలుష్యం వంటి కారణాల వల్ల పులుల సంఖ్య గతంలో గణనీయంగా తగ్గిందని, వాటి సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వివరించారు. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా పులుల సంరక్షణ కోసం తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. పులులను సంరక్షించడం అంటే ప్రకృతిని, పర్యావరణాన్ని, భవిష్యత్ తరాలను రక్షించడమేనని పేర్కొన్నారు.అడవులు భూమికి ఊపిరితిత్తుల వంటివని, అవి వర్షపాతం, స్వచ్ఛమైన గాలి, జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అడవులను రక్షించే బాధ్యతను స్వీకరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని, వన్యప్రాణులను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఉపాధ్యాయుడు సురేష్ పాల్గొన్నారు. అటవీశాఖ తరఫున డిఆర్ఓ నాగు నాయక్, ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య, ఎఫ్ బీ ఓ లు సరోజ, హేమలత , భార్గవి , మహబూబ్ బాషా , ఏ బీ ఓ సుబ్బరాయుడుతదితరులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై ఆసక్తి కనబరిచారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి,,,,,

**ఎమ్మిగనూరు నంది పత్రిక జులై 29** ప్రస్తుతం జరుగు పార్లమెంట్ వర్షాకాలపు సమావేశాలలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపియస్) జిల్లా అధ్యక్షులు యస్.దేవసహా యం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు డిమాండ్ చేశారు. బుధవారం “దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా పోరాట సంఘం“ భాగస్వాములైన దళిత ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో సీట్లు పెంపుకై నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు ఆమోదం కై 131 వ రాజ్యాంగ సవరణ కోసం బిల్లు ప్రవేశపెడుతున్నప్పుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం 132 వ రాజ్యాంగ సవరణ చేస్తే తప్పేమిటని ప్రశ్నించారు.1956 లో సిక్కు మతం లోని దళితులకు, 1990 లో బౌద్ధమతంలోని దళితులకు ఎస్సీ హోదా కల్పించినప్పుడు క్రైస్తవ మతం మారిన దళితులు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన జాతీయ కమిషన్లు అన్నియు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా కొనసాగించాలని సిఫార్సులు చేశాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.4 శాతం ఉన్న అగ్రకులాలు మతం మారిన అగ్రకులాలు ఈ బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లను విద్యా,ఉద్యోగ రంగాలలో పొందుతున్నప్పుడు దళితులకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లలో మతంతో సంబంధం లేకుండా అనుభవించుకుంటామంటే కేవలం క్రైస్తవ మతాన్ని స్వీకరించినందుకు మాత్రమే నిరాకరించడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ...2009 లో కాంగ్రెస్, 2019 లో టీడీపి,2023 లో వైసీపీ ఏకగ్రీవంగా అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్రానికి నివేదించాయని తెలిపారు. ఎస్సీలకు మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం,మత స్వాతంత్ర్యపు హక్కులను సూచించే ఆర్టికల్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయే అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. కుల వ్యవస్థ ఉన్నంతకాలం సామాజిక గుర్తింపులో అంతరాలు,ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం,కుల వివక్ష ఉన్నంతకాలం ఎస్సీ ఎస్టీ ఇతరులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. మతానికి రిజర్వేషన్లకు ముడి పెట్టడం సరికాదని మండి పడ్డారు. దళితులు క్రైస్తవం, సిక్కు,బౌద్ధ,ఇస్లాం, జైన్ ఇతర మతాలలోకి వెళ్లినప్పటికీ వారి కులం పోలేదని,పేదరికం తొలగిపోలేదని,వారి సామాజిక హోదా పెరగలేదని అందుకే దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న, అనుభవిస్తున్న ఆకలి, అవమానాలు,పేదరికం,వివక్ష, అణచివేత,సామాజిక బహిష్కరణలను దృష్టిలో పెట్టుకొని జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ కేంద్రానికి సానుకూలంగా నివేదికలు సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరేకంటి భాస్కర్,బేడ,బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, రిటైర్డ్ ఎల్.ఐ.సి. ఏ.ఓ.పరిగెల భాస్కర్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు టీచర్ ఎరుకల కృష్ణ,ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి గంజహాళ్ళి మహాదేవ్ మాదిగ,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రాజు, కెవిపిఎస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, గోనేగండ్ల కరుణాకర్,సుమాల అంతోని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల రాజు, గుంటెప్ప, పొనకల దిన్నె లక్ష్మన్న , చిలకలడోణ దానియేల్ తదితరులు పాల్గొన్నారు.



# కొందరు కావాలనే ఉద్దేశంతోనే నా పై ఆరోపణలు,.!!

**ఏఐబిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్,**




అసత్య ప్రచారాలతో గత కొద్ది రోజులుగా వస్తున్న ఆరోపణల ను ఏ ఐ బి ఎస్ యు, రాష్ట్ర అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్, తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా పలు స్టూడెంట్ యూనియన్ నాయకుడిగా ఉంటూ.. పలు ఉద్యమాలలో పాల్గొంటూ అనేక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ... విద్యార్థుల భవిష్యత్తు వారి కార్యాచరణకు దోహదపడుతున్నానని అయితే గత రెండు రోజుల నుండి నా పై మరియు నా మిత్రుడు. అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్యా.పైన కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ ... మానసికంగా ఇబ్బందులకు గురి పెడుతున్నారు.కొందరు వ్యక్తిగత విమర్శలు చేస్తూ.. వారి స్వార్థ ప్రయోజనాల కోసం మా పైన అక్రమ కేసు బనయించడం జరిగిందని ఆ కేసు లో కోర్ట్, నుండి బెల్ తెచ్చుకోవడం జరిగిందని నేను ఏ తప్పు చెయ్యకపోయినా ఇలాంటి తప్పుడు అక్రమ కేసులు బనాయించడం సరికాదని ఎన్ని అక్రమ కేసులు బనాయించిన విద్యార్థుల భవిష్యత్ ముఖ్యమని వారి ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు.

# బేతంచెర్ల సాయిబాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.



**బేతంచెర్ల జులై 29 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందు గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు ఆశాఢ మాస గురు పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం నాడు కృపానంద కమిటి ఆధ్వర్యంలో వినాయక, దత్తాత్రేయ, శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ మహాలక్ష్మి అమ్మ వారికి పుష్పాలంకరణలు చేసి,సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాభిషేఖం, కుంకుమార్చన మొదలగు పూజలు వైభవోపేతంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తాదులు తరలి వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ సాయి బాబా మందిరం ఆవరణలో తులాభార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

## ఖాసీం వల్లి సేవలు ప్రశంసనీయం

**బాలాయపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా. దస్తగిరి బాబు**

**కాశినాయన, జూలై 29 (నంది పత్రిక):** తరతరాల పేదరికాన్ని ఎదిరించడానికి చదువు ఒక్కటే మార్గమని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి పేర్కొన్నారు. కాశినాయన మండలం లోని బాలాయ పల్లె మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా. దస్తగిరి బాబు ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఖాసీం వల్లి సుమారు పదివేల రూపాయల తో విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ప్రతీ పేదింటి బిడ్డ బాగా చదివి తమ తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని ఆయన కోరారు. తాను జీవితంలో అనేక ఇబ్బందులు చవి చూశానని, అందుకే పేద విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ కనబరచి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. ప్రధానోపాధ్యాయులు పల్లా. దస్తగిరి బాబు మాట్లాడుతూ... పేద విద్యార్థుల చదువు కోసం ఖాసీం వల్లి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాల కు హాజరై చక్కగా చదివి తమ జీవితానికి ఉన్నత బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పంట భీమా రైతన్నలకు వరం

**- సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు**

**కొత్తపల్లి - నంది పత్రిక** : మండలంలోని రైతన్నలు తప్పకుండా పంట బీమా చేసుకోవాలని పంట బీమా రైతన్నలకు వరమని నాగంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము చైర్మన్ నాగేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులందరూ (ప్రధానమంత్రి పసల్ భీమా మరియు వాతవరణ ఆధారిత పంట బీమా నమోదు తప్పక చేసుకోవాలన్నారు పంట బీమా నమోదుకు ప్రత్తి పంటకు 1600, వేరుశీనగ రూ. 560, మొక్క జొన్న రూ. 660, ఉల్లి రూ. 450, వరి రూ. 800 ఎకరా చోప్పున బ్యాంకు ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణం పొందిన వారు మీ యొక్క బ్యాంకు శాఖ ద్వారా భీమ పొందవచ్చన్నారు. రుణం లేని వారు మీ దగ్గరలో ఉన్న మీసేవ మరియు సిఎస్సి సెంటర్ల ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో– లో నాంపల్లి (ప్రాథమిక వృనసాయ సహకార పరపతి సంఘము యొక్క డైరెక్టర్లు రాధకృష్ణారెడ్డి, హుస్సేనయ్య మరియు సంఘ సిబ్బంది పాల్గోన్నారు.



# భోజనం, పరమటూరు రైతులతో సమావేశం





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 29** :వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. బండి ఆత్మకూరు మండలం భోజనం పరమటూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరమటూరు గ్రామంలో జాతీయ వంట నూనె మిషన్- నూనె గింజలు ( ఎన్ ఎం ఓ యి - ఎస్) బ్లాక్ ప్రదర్శనలో సాగు చేసిన సోయా చిక్కుడు పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ పలు కీలక సూచనలు చేశారు. జాతీయ నూనె గింజల మిషన్ పథకం కింద రైతులకు సోయా చిక్కుడు విత్తనాలను, జీవ నియంత్రణ ఎరువులు ట్రైకోడెర్మా విరిడి మరియు సూడోమోనాస్ రైతులకు పంపిణీ చేశారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదైందని తెలిపారు. అలాగే జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు లేకపోవడంతో వరి సాగును వీలైనంత వరకు తగ్గించాలని, అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు.వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే పెసర్లు, మినుములు, సజ్జలు, కొర్రలు, మొక్కజొన్న, అముదం వంటి అరుతడి పంటలను సాగు చేయాలి,ప్రధాన పంటల్లో అంతర పంటలుగా పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో నష్టాలను తగ్గించుకోవచ్చునని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటిని సాగు చేసిన పంటలకు రక్షక తడులుగా వినియోగించాలని అన్నారు. నిర్ణీత గడువులోగా ప్రతి రైతు వేసిన పంటలకు పంట బీమా చేయించుకోవాలని, దీని ద్వారా భవిష్యత్తులో పంటలు నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు . బీమా కొరకు జూలై 31 వరకు,వరికి ఆగష్టు 15 వరకు అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సాంకేతిక సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలి.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థిక నష్టాలను నివారించాలని రైతులను ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ అంజలి, పరమటూరు సొసైటీ చైర్మన్ సాయిబాబా రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి ప్రసన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

## దోమ పుట్టకూడదు- కుట్టకూడదు

### మెడికల్ అధికారి వై శ్రీనివాసులు



**బద్వేల్, జులై 29 (నంది పత్రిక)**డెంగ్యూ వ్యతిరేకం మాషోత్సవ సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్ పరిధిలోని చెన్నకేశం పల్లె ఉన్నత పాఠశాల నందు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా వైద్యులు వై. శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అనే నినాదంతో పాఠశాల పరిసరాలు శుభ్రముగా ఉంచుకోవాలని దోమల వలన వచ్చు వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా బోదకాలు మెదడువాపు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొనవలెను అని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డెంగ్యూ వ్యాధి లక్షణాలు నివారణ కొరకు జాగ్రత్తలను గురించి కూడా వివరించడమైనది . ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు దోమలు నివాసము ఏర్పరచుకొను ప్రదేశాలను గురించి మరియు లార్వా అభివృద్ధిని గురించి డెమోస్ట్రేషన్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి.వెంగయ్య మాట్లాడుతూ రాష్ట్రీయ బాలుర స్వస్తియ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి ఎత్తు బరువు బీపీ షుగర్ మొదలగు పరీక్షలు జరిపి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయితే మెడికల్ అధికారి దృష్టికి తీసుకొని వచ్చి వైద్యము తీసుకున్నవలసినది. అదేవిధంగా 14 నుండి 15 సంవత్సరాల బాలికలకు గర్భాశయముఖ ద్వార కాన్సర్ నివారణ కొరకు హెచ్ పి. వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను గురించి మరియు సీజన్లో వచ్చు అంటువ్యాధుల పైన అసంక్రమ సంక్రమణ వ్యాధుల పైన బేటి బచావో బేటి పడావో మరియు బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. అనంతరం స్మాల్ కిచెన్ దర్శించి నిర్వహణ ప్రాముఖ్యతను గురించి డాక్టర్ వై శ్రీనివాసులు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్ధన్ రావు వెంకటసుబ్బయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య, రమణ ,ఉపాధ్యాయులు మరియు ఏ.ఎన్.ఎంలు భానుమతి ,కృష్ణవేణి ఆశా కార్యకర్త సుబ్బమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల్లో నిరక్షరాస్యత, నిరుద్యోగం తగ్గించడమే లక్ష్యం



### ఉన్నత విద్య, ఉపాధి కల్పన కోసం

### "కూటమి"కృషి

### సి.ఈ.డి.ఎం. యాప్ ద్వారా పోటీ పరీక్షలకు

### మైనారిటీ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణ

### మైనారిటీలు అన్ని రంగాలలో సత్తా చాటాలి

### సి.ఈ.డి.ఎం-ఏపీ కార్యాలయ

### ప్రారంభోత్సవమ్ లో మంత్రి ఫరూక్

**అమరావతి, జులై 29. నంది పత్రిక**:రాష్ట్రంలోని మైనారిటీ కుటుంబాల్లో నిరక్షరాస్యత తగ్గించి, ఉన్నత విద్య, ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళికా బద్ధంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.బుధవారం మంగళగిరి లోని వడ్డేశ్వరంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి.ఈ.డి.ఎం)- ఏపీ ప్రధాన కార్యాలయ నూతన ప్రాంగణాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు.మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్,వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ , మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ అధ్యక్షతన,సి.ఈ.డి.ఎం డైరెక్టర్ యాకుబ్ భాషా పర్యవేక్షణలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఫరూక్ ప్రసంగించారు. జస్టిస్ సచార్ నివేదిక ప్రకారం మైనారిటీలు, అందులో ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా దళితుల కంటే వెనుకబడి ఉన్నారన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇందుకు ముఖ్యంగా నిరక్షరాస్యత, నిరుద్యోగం ప్రధాన కారణాలుగా ఉన్నాయని , ఈ రెండింటిని అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికత తో కూడిన , వివిధ మార్గాల ద్వారా చర్యలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. మైనారిటీలలో నిరక్షరాస్యతకు అడ్డుకట్ట వేయడం, అక్షరాస్యత పెంపొందించి ఉన్నత విద్య, ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించడం ద్వారా మైనారిటీల సాధికారత లక్ష్యం నెరవేరుతుందని మంత్రి ఫరూక్ అన్నారు.లి

**సి.ఈ.డి.ఎం ద్వారా మైనారిటీల్లో వెలుగు** మైనారిటీల అభివృద్ధికి తీవ్ర అవరోధాలుగా ఉన్న వాటిని అధిగమించేందుకు విద్య, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం సి.ఈ.డి.ఎం ఏర్పాటు చేయడం జరిగిందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు, వివిధ ప్రొఫెషనల్ కోర్సులకు, ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించాలనే ఉద్దేశంతో 1994లో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఒక చిన్న, సాధారణ కోచింగ్ సెంటర్ గ ఆవిర్భవించిన సి.ఈ.డి.ఎం,తన ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో మైనారిటీల అభివృద్ధిలో ఒక కల్పతరువుగా మారిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటుచేసిన ఘనత, ఉపాధి కల్పనకు ఆటోనగర్ లు ప్రారంభించిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సారధ్యంలో మారుతున్న కాలానికి అనుగుణంగా, దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యున్నత సాంకేతికతతో కూడిన సరికొత్త సౌకర్యాలను మైనారిటీల సంక్షేమానికి కల్పించడం జరిగిందన్నారు. సి.ఈ.డి.ఎం ద్వారా ప్రపంచస్థాయి విజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ క్లాస్‌రూమ్ లను,డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. పోటీ పరీక్షల విద్యా బోధనలో పేరుగాంచిన ఢిల్లీ, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో ఉండే నిపుణులైన అధ్యాపకుల పాఠాలను, రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న మైనారిటీ విద్యార్థులకు కూడా సమానంగా ఉచితంగా అందించేలా హై-టెక్ స్టూడియో రికార్డింగ్, లైవ్ బోధనా సదుపాయాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

**సీఈడీఎం మొబైల్ యాప్ ను ప్రారంభించిన మంత్రి ఫరూక్**

సి.ఈ.డి.ఎం-ఏపీ రూపొందించిన మొబైల్ యాప్ ను మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రారంభించారు. నిరుపేద కుటుంబాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు కోచింగ్ ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించినట్లు మంత్రి వెల్లడించారు. సి.ఈ.డి.ఎం ప్రత్యేక యాప్ ద్వారా యుపీఎస్సి, ఏపిపిఎస్సి,గ్రూప్స్, పోలీస్ రిక్రూట్‌మెంట్, డీఎస్సీ, టెట్, నీట్, ఐఐటీ జేఇఇ లాంటి దేశ, రాష్ట్ర స్థాయి అత్యున్నత పోటీ పరీక్షలకు పూర్తి ఉచితంగా, అత్యంత నాణ్యమైన శిక్షణను మొబైల్ ఫోన్ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. మైనారిటీ విద్యార్థులు ముఖ్యంగా అమ్మాయిలు వారి ఇంటి నుండే వారికి కావాల్సిన పోటీ పరీక్షలకు సంభందించిన క్లాసులు ఈ యాప్ ద్వారా చూడవచ్చునని వినవచ్చునని, ప్రత్యేక ఉచిత శిక్షణ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. టిడిపి ప్రభుత్వం 2014-2019 లో సిఇడిఎం కు రూ.36.50 కోట్లు కేటాయించడం ద్వారా 22,323 మంది విద్యార్థులు లబ్ది పొందడం జరిగిందన్నారు.



2024 లో అధికారంలోకి వచ్చిన కూటమి మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి రూ.12 కోట్లు సి.ఈ.డి.ఎంకు కేటాయించడం జరిగిందన్నారు.

**ఆచరించి చూపడమే "కూటమి" ఘనత** హామీలతో సరిపెట్టే ప్రభుత్వం తమది కాదని, ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా నిధులు విడుదల చేసి ఆచరించడమే కూటమి ప్రభుత్వం ఘనత అని మైనారిటీ మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. మైనారిటీల ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అనుసరించిన విధానాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు.ఇటీవల జరిగిన డి ఎస్ సి పరీక్షల్లో సి.ఈ.డి.ఎం ద్వారా శిక్షణ పొందిన 1,780 మంది విద్యార్థులలో, ఏకంగా 152 మంది మైనారిటీ అభ్యర్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికై తమ కలలను నిజం చేసకోవడమే ఇందుకు నిదర్శమని అన్నారు. కాగా జగన్ అర్థం పర్థం లేని అసత్య ఆరోపణలు మెగా డీఎస్సీ పై చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 మందికి టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే 350 మంది విద్యార్థులకు నీట్, ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఏపీపీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్ ఉద్యోగాలు, టెట్ పరీక్షల్లో మునుపెన్నడూ లేని విధంగా మైనారిటీ విద్యార్థులు సత్ఫలితాలు సాధిస్తుండటం గర్వకారణంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో సి.ఈ.డి.ఎం సహకారంతో నడిచిన ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థులు రికార్డు స్థాయిలో 87శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారని అన్నారు.సి.ఈ.డి.ఎం ఆధ్వర్యంలో ఇటీవల 7000 మంది పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఒక్కొక్కరికి 8 సెట్లు వర్క్ బుక్స్ ను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. 2026-27 విద్యాసంవత్సరంలో గ్రూప్-×, గ్రూప్-××, పోలీస్ మొదలైన రిక్రూట్మెంట్ ల కోచింగ్ దాదాపు గా 9100 విద్యార్థులకు ఉచితంగా అందించనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.

**సి.ఈ.డి.ఎం పేరు మార్పుకు ప్రతిపాదన** మైనారిటీల అభివృద్ధికి మార్గ నిర్దేశకత్వ భాగస్వామ్య పాత్ర పోషిస్తున్న సి.ఈ.డి.ఎం పేరును మార్చాలని పలువురు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకోవచ్చారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ స్టడీ సర్కిళ్ల తరహాలోనే సి.ఈ.డి.ఎం కూడా పనిచేస్తున్నప్పటికీ, సి.ఈ.డి.ఎం గురించి ఎక్కువ శాతం మందికి తెలియడం లేదని వివరించారు. వెంటనే మంత్రి ఫరూక్ స్పందిస్తూ పేరును మార్చేందుకు ప్రతిపాదన పంపాలని డైరెక్టర్ ను ఆదేశించారు. మైనారిటీ అనుబంధ శాఖల ద్వారా ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు మైనారిటీల సంక్షేమానికి చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు.వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ నేతృత్వంలో తాలీం -ఏ -హునర్ పథకం ద్వారా 250 మందికి ఉచిత కార్పొరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్య, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ నేతృత్వంలో మెగా జాబ్ మేళా నిర్వహించి 608 మందికి ప్రైవేట్ ఉద్యోగాల కల్పన,హజ్ కమిటి చైర్మన్ హసన్ భాషా నాయకత్వంలో హజ్ -2025, హజ్ -2026 విజయవంతంగా నిర్వహన,ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ ఆధ్వర్యంలో వినూత్న పథకాలతో ఉర్దూ భాషాభివృద్ధికి జరుగుతున్న కృషి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ, అనుబంధ శాఖల డైరెక్టర్లు, సభ్యులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్వేల్ ఏరియాలో ఆగస్టు6 నుంచి 15 వరకు సిపిఐ ప్రచారఆందోళనలు



**బద్వేల్ జులై 29నంది పత్రిక** : సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యలపై సమర శంఖం పూరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బుధవారం సిపిఐ ఏరియా కార్యవర్గ సమావేశం బద్వేల్ పట్టణంలోని జీవీ భవనం నందు బి రవికుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది అనంతరం సిపిఐ ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం, కూటమి ప్రభుత్వ వాగ్దానాలు, ఏమి ప్రజలకు ఇచ్చారని ఇంటింటికి టిడిపి సంబరాలు చేస్తున్నారని వారు అన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చారా, మహిళలకు నెల నెల 1500 రూపాయలు అకౌంట్ లో జమ చేశారా, 25 లక్షల ఉద్యోగాలు ఏ మూలన దాగి ఉన్నాయని వారు పాలక ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలన్నింటినీ నాశనం చేయడమే కారణం గా విద్యార్థుల్లో, యువకుల్లో, ఆగ్రహ జ్వాలలు రగిలిపోతున్నాయని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు నమ్మ బలికి, ఒక్క ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవని, మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పేరుతో ప్రచార ఆర్భాటం తప్ప మరొకటి లేదని, వికసితభారత్ అని మోడీ దేశంలో ఆకలి,దరిద్రం ప్రాంతీయ అసమానతలు, పెరిగిపోతున్న జిడిపి రేటు నానాటికి తగ్గుతున్న, భారత్ వెలిగిపోతుంది అని చెప్పడం అవివేకం అని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సాగిలపడి మద్దతిస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై, తీరుకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్, పివి రమణ, కోశాధికారి పడిగే వెంకటరమణ , కార్యవర్గ సభ్యులు సునీల్, గూడూరు పెంచలయ్య, కేశవ, నాగ సుబ్బయ్య, పేరయ్య, సఫా, నాగరాజు, నాగేష్, జివిల్ నరసింహ, జాకోబ్ ఓబులమ్మ, షాహిదా, సలోమి, తదితరులు పాల్గొన్నారు

## అడవులు, పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పెద్ద పులుల పాత్ర అత్యంత కీలకం ఎఫ్ఆర్వో మురళీకృష్ణ



**మహానంది జూలై 29 (నంది పత్రిక):-** అడవులు, పులులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎఫ్ఆర్వో జే.మురళికృష్ణ పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా అడవులు, పులుల సంరక్షణపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ అడవుల మనుగడ జీవవైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర కీలకమని అన్నారు.పులులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పెద్దపులుల పాత్ర అత్యంత కీలకమన్నారు.పులుల సంఖ్య పెరిగితే టూరిజం అభివృద్ధి చెంది, జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అటవిలోని వెదుర్లు నరకకూడదు,జంతువులను వేటాడకూడదని తెలిపారు.విద్యార్థులు తల్లిదండ్రులు,ప్రజలు, బంధువులకు అటవీ, పులులను సంరక్షించడంపై అవగాహన కల్పించాలన్నారు.అటవి జంతువులను వేటాడితే చట్టపకారం చర్యలు ఉంటాయన్నారు.మన మహానంది నల్లమల అడవిలో పులులను సంరక్షిస్తే స్థానికంగా జీవనోపాధి లభిస్తుందన్నారు.అనంతరం డ్రాయింగ్, వ్యాసరచన, వకృత్వం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, డీఆర్వోలు హైమావతి,రత్న ప్రభావతి, ఎఫ్ ఎస్ ఓలు రామకృష్ణ, నాగేంద్రయ్య,శ్రీతేజ, ఎఫ్బిఓలు ప్రతాప్, పరమేశ్వరి,ఫారెస్ట్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గసిబ్బంది

# సింగవరం, ఈర్నపాడు, సోమయాజుల పల్లెలలో ఇంటింటా ప్రచారం





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 29:** కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులలో పాలుపంచుకుంటూ ఉందని, బండి ఆత్మకూరు మండలం క్లస్టర్ ఇంచార్జి లింగారెడ్డి పేర్కొన్నారు. రెండు సంవత్సరాల కూ టమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు లింగారెడ్డి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈర్నపాడు, సింగవరం, సోమయాజుల పల్లె గ్రామాలలో ఇంటింటా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. కూ టమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కుటుంబంలో ఎంతమంది చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయడం జరిగిందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిగించడం జరిగిందని అన్నారు. వయోభారం తో అల్లాడుతున్న వృద్ధులకు, వితంతు మహిళలకు, వికలాంగులకు పెన్షన్లను పెంపు చేసి ఇవ్వడం జరుగుతూ ఉందని అన్నారు. ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యాలకు నోచుకోని గ్రామాలకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రోడ్లను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. గ్రామాలలో పనిచేస్తున్న బూత్ ఇన్చార్జీలు,కో యూనిట్ ఇన్చార్జీలు, గ్రామాలలో పర్యటించి

ఇంటింటా ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం అమలు చేసిన పథకాలను గురించి ప్రజలకు వివరించాలని లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి వెంకటరామయ్య,శంకర్ రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి బండి శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి,ప్రతాపరెడ్డి పిట్టం శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, ఓంకారం చైర్మన్ చెన్నారెడ్డి,రామసుబ్బయ్య, నబి రసూల్, కలాం, బూత్ ఇంచార్జీలు రమేష్ రంగస్వామి శేఖర్ తో పాటు ఆయా గ్రామ పార్టీ ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ రాముడుకి ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. జూలై 29 . (నంది పత్రిక ):**న్యూ పెయింటింగ్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, నంద్యాల వారి ఆధ్వర్యములో శ్రీరామ ఆర్ట్స్ అధినేత, ది నంద్యాల జిల్లా లెజండరీ ఆర్టిస్ట్... స్వర్గీయ చందా రామయ్య 6 వ వర్ధంతి సందర్భముగా ఆర్టిస్ట్ రాముడు కి చందా రామయ్య స్మారక పురస్కారం అవార్డ్ మరియు సన్మానము చందా రామయ్య కుటుంబ సభ్యుల సహకారముతో జరిగినది. ఇందులో భాగంగా పెద్దలకు, కమిటి మెంబర్స్ కి సన్మానము జరిగిది. ప్రెసిడెంట్ : ధనరాజు , ఆర్టిస్టలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. లయన్ చందా మోహన్, లయన్స్ సేవ అధ్యక్షులు సందీప్ కుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, జోన్ చైర్మన్ సోమశిల నాగరాజు, సభ్యులు పోలూరు జనార్దన్, కిరాణలాల్, మహేష్ పాల్గొన్నారు.



## రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి



**మహానంది జూలై 29 (నంది పత్రిక):–** రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంట వేయరాదని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం తమ్మడపల్లె, బొల్లవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.రైతులు ప్రస్తుతం వరికి బదులు ప్రత్యామ్నాయంగా మినుము,పెసర, ఆముదము,నువ్వులు,కొర్ర,సజ్జ లాంటి ఆరుతడి పంటలు వేయాలన్నారు.మొక్కజొన్న, మినుము, వేసిన రైతులు ఈనెల 31వ తేదీలోగా పంట బీమా చేయించుకోవాలన్నారు.వరి పంట వేసిన రైతులు ఆగస్టు 15వ తేదీలోగా పంట బీమా చేయించుకోవాలని తెలియజేశారు.ఉద్యాన శాఖ అధికారి హరేంద్ర మాట్లాడుతూ అరటి పంటకు పంట బీమా చేయించుకోవడానికి ఆఖరి తేదీ జూలై 31 వ తేదీ కాబట్టి అరటి వేసిన ప్రతి రైతు వెంటనే పంట బీమా చేయించుకోవాలని సూచించారు.గ్రామ ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులు శ్రీనివాస్,భవ్య శ్రీ , రైతులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి.



**బేతంచెర్ల జులై 29 ( నందిపత్రిక ).** అనారోగ్యంతో కర్నూల్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొరుమాను కొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లును బుధవారంనాడు రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు యువ నేత బుగ్గన అర్జున్ రెడ్డి పరామర్శించారు. బాధితుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.బుగ్గన అర్జున్ రెడ్డి వెంట బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణంరెడ్డి,మనుమోహన్ రెడ్డి,బేతంచెర్ల మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వరరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ,వైసీపీ నాయకులు సలీం,వలి భాష,చిన్నఎద్దులన్న, అడపాల తిరుమలేష్, తదితరులు ఉన్నారు.

## “నంద్యాల ప్రజలు వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మరు . ఎన్ . ఎం.డి.ఫిరోజ్“



**నంద్యాల సిటీ బ్యూరో జులై 29 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పై అసత్య ఆరోపణలు చేస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారి నాయకత్వంలో విద్య, ఉపాధి, యువత సంక్షేమం, ఐటీ రంగాల అభివృద్ధికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీకి ఇప్పుడు ప్రజల్లో ఆదరణ లేకపోవడంతో తప్పుడు ప్రచారాల ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు. అసత్యాలు, నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను నంద్యాల ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఫిరోజ్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్పీఆర్బీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ మేరకు టీఎస్ఎల్పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

## శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నా కబడ్డీ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి : పస్పిల్ మున్నా



**నంది పత్రిక ఆత్మకూరు..** శ్రీశైలం నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడాకారులు ఇటీవలే అమరావతి ఛాంపియన్షిప్ సెలెక్షన్స్ లో పాల్గొని జిల్లాస్థాయి కబడ్డీ విభాగం లో సెలెక్షన్ అయిన వారికి ఈరోజు నుంచి 10 రోజుల వరకు ఆత్మకూరు కెవికె స్టేడియం లో కబడ్డీ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు ఈ సందర్భంగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయం లో మాట్లాడుతూ ఆగస్టు 10 వ తేదీ నంద్యాల జిల్లాలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఉన్నాయని, పోటీల్లో పాల్గొనడానికి ఆత్మకూరు లో 10 రోజుల క్యాంప్ రేపటి నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాంప్ లో శిక్షణ తీసుకొనే క్రీడాకారులకు ఉచితంగా వసతి మరియు భోజనం ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు క్యాంప్ లో శిక్షణ ఉదయం మరియు సాయంత్రం ఫ్లడ్ లైట్ లలో నిర్వహిస్తామని తెలిపారు ఇటీవలే ఆత్మకూరు పట్టణంలో శ్రీశైలం నియోజకవర్గస్థాయి కబడ్డీ సెలెక్షన్స్ లో పాల్గొని జిల్లాస్థాయి కి సెలెక్ట్ అయిన వాళ్ళు ఈ యొక్క క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు నియోజకవర్గ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకరిస్తున్నారని,ప్రతిఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు.క్యాంప్ కి సంబంధించిన సమాచారం కోసం 9441060684 నెంబర్ ని సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాయబ్.సయ్యద్.అసదుల్లా,జూనియర్ కళాశాల లెక్చరర్ అబ్దుల్ జబ్బార్,స్టేడియం ఖోఖో శిక్షకులు మహబూబ్,స్టేడియం కబడ్డీ శిక్షకులు సతీష్,శిక్షణ తీసుకొనే క్రీడాకారులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ శంకుస్థాపన





## ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,,,

**ఎమ్మిగనూరు నంది పత్రిక జూలై 29** ఎమ్మిగనూరు సమీపంలోని బనవాసి వద్ద ఏర్పాటు కానున్న –ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ఎమ్మిగనూరు మున్సిపాలిటీ ఎం ఐ జి లేఔట్ భూమి పూజ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు చైర్మన్ తో కలిశారు ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ఎమ్మిగనూరు ప్రాంత అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని భావిస్తునాను,ఈ ప్రాంతంలో ఇప్పటికే నవోదయ విద్యాలయం, ఏపీఆర్ఎస్/ఏపీఆర్జేసీ విద్యాసంస్థలు, ఎంఎస్ఎంఈ & టెక్స్టైల్ పార్క్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, సీమన్ ఫ్రోజన్ బుల్స్ స్టేషన్ వంటి కీలక సంస్థలు ఏర్పాటు కావడం వల్ల బనవాసి పరిసర ప్రాంతం విద్య, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా ఎదుగుతోంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ అధికారి గంగిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య ,బందే నవాజ్ ,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు



## తాగునీటి పైప్లైన్ లీకేజీల నివారణకు తక్షణ చర్యలు

### ‘నంది పత్రిక‘ కథనానికి స్పందించిన అధికారులు.. పైపులైన్ మరమ్మతు పనులు ప్రారంభం



నంది

వారం రోజులుగా మురికి నీటి సరఫరా..

రోగాల బారిన పడుతున్న ప్రజలు

**వెలుగోడు, జులై 29 (నంది పత్రిక):** వెలుగోడు మేజర్ పంచాయతీ పరిధిలో గత రెండు రోజుల క్రితం ‘నంది పత్రిక‘లో ప్రచురితమైన తాగునీటి కాలుష్యం కథనంపై అధికారులు తక్షణమే స్పందించారు. గ్రామంలో కలుషిత నీటి సరఫరా సమస్యను తీవ్రంగా పరిగణించిన వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్ మరియు ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎఈ జైపాల్ రెడ్డి నివారణా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.తాగునీటి పైపులైన్లలో లీకేజీలు ఏర్పడటం వల్లే మురికి నీరు చేరుతోందని గుర్తించి, పాత పైపులను తొలగించి వాటి స్థానంలో నూతన పైపులను అమర్చే మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు. ఈ పనులను అధికారులు దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ ఖలీల్ ఖాన్, పంచాయతీ సిబ్బంది మరియు సాంకేతిక బృందం పాల్గొని పనులను వేగవంతం చేశారు. త్వరలోనే తాగునీటి లీకేజీల సమస్యను పూర్తిగా పరిష్కరించి, గ్రామస్థులకు రక్షిత మరియు శుద్ధమైన తాగునీటిని అందిస్తామని అధికారులు తెలిపారు. అధికారుల తక్షణ స్పందనపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





# పులుల సంరక్షణలో ప్రజాభాగస్వామ్యం





## ఈర్నపాడులో గ్లోబల్ టైగర్ డే

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 29:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈ ర్నపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్లోబల్ టైగర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ చైతన్యకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు అటవీశాఖ ఆధ్వర్యంలో పులుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యత, తదితర అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఇచ్చి సత్కరించారు. విద్యార్థులతో వన్యప్రాణుల సంరక్షణపై గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ మాట్లాడుతూ పులుల సంరక్షణ, అంటే కేవలం పులులను కాపాడడం మాత్రమే కాదని, పులులకు ఆవాసమైన అడవులను, నీటి వనరులను రక్షింపబడితేనే, పులులు ఇతర వన్యప్రాణులు మనుగడ సాగించగలరని అన్నారు. అడవులు మనకు స్వచ్ఛమైన గాలి నీరు వాతావరణం, సమతుల్యత వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయని తెలిపారు. పులుల సంఖ్యను ప్రజలలో బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పొందించడమే గ్లోబల్ డే యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అడవుల సంరక్షణలో, యువతతో పాటు ప్రజాభాగ స్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పాఠశాల సిబ్బంది, అటవీ శాఖకు చెందిన సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, బీట్ ఆఫీసర్లు రాజేష్, ఫక్రుద్దీన్, ఎన్జీవో శ్రీధర్, అన్నెం ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పులులదినోత్సవ వేడుకలు.



**రుద్రవరం ప్రతినిధి జులై 29 (నంది పత్రిక):** అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా నంద్యాల టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ సి చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రవరం సబ్ డి ఎఫ్ ఓ. ఎస్ బి శ్రీనివాసులు రెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తుజావలి ఆధ్వర్యంలో రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ లోని అహోబిలం సెక్షన్ అహోబిలం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ పులుల దినోత్సవం వేపులుల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ వ్యవస్థలో పులి అత్యంత ప్రాముఖ్యత కలిగినటువంటి జంతువు కావున పులుల ఆవాసాలను రక్షించడం, వాటి కారిడార్లను పునరుద్ధరించడం, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం వంటి విషయాలను తెలియజేయ చేశారు. రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తు జావలి మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు పర్యావరణం, వన్య ప్రాణులపై అవగాహన కల్పించుట నిమిత్తమై పెద్ద వంగలి బీట్ లో 70 హెచ్ ఏ, సి సి ఏ ప్లాంటేషన్ సందర్శించి వన్యప్రాణుల ఆవశ్యకత గురించి మరియు జీవవైవిధ్యము గురించి విద్యార్థులకుఅవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమం లో సెక్షన్ ఆఫీసర్లు టి రామకృష్ణ, జి శ్రీనివాసులు, వి జేమ్స్ పాల్ బీట్ ఆఫీసర్లు నాగ ఉసేనయ్య, సురేంద్ర గౌడ్, నగేష్, నరసింహారెడ్డి ,స్కూల్ హెడ్మాస్టర్ వెంకటరమణ, ఇతర టీచర్స్ మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



# శాకంబరీ దేవి నమోస్తుతే





## మహానంది క్షేత్రంలో వైభవంగా శాకంబరీ ఉత్సవాలు

**మహానంది జూలై 29 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో ఆషాడమాసం గురుపౌర్ణమి పురస్కరించుకొని శ్రీ కామేశ్వరి అమ్మవారు శాకంబరీ దేవి అలంకారంలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు శ్రీ కామేశ్వరి అమ్మవారికి అభిషేకార్చన పూజలు నిర్వహించారు.ముందుగా

అమ్మవారికి వివిధ రకాల కూరగాయల మాలలతో అలంకరించి అనంతరం గర్భాలయం, అంతరాలయం, సరస్వతి మండపాలన్నింటిని కాయకూరలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.అమ్మవారికి, శ్రీ చక్రానికి శాకాలతో సహస్రనామార్చనలు నిర్వహించి శాకనివేదనం,శాకహారతులు పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో లోక కళ్యాణార్థం 3 రోజులపాటు శాకంబరీ దేవి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. మొదటిరోజు శ్రీ కామేశ్వరి అమ్మవారిని ఆకుకూరలతో, రెండవ రోజు ఫలాలతో, చివరిరోజైన మూడవ రోజు గురు పౌర్ణమి నాడు వివిధ రకాల కూరగాయలతో అలంకరించడం జరిగిందన్నారు. గతంలో పౌర్ణమినాడు మాత్రమే శాకాంబరి ఉత్సవం నిర్వహించడం జరిగేదని, ఈ సంవత్సరం ప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఎల్ బి నగర్ మార్కెట్ నుంచి శ్రీకాంత్ రెడ్డి బృందం మరియు కర్నూలు మార్కెట్, నుంచి గిరిధర్ బృందం షుమారు 2 వేలు కేజీలకు పైగా అన్నిరకాల కూరగాయలను భక్తితో అందజేసినట్లు తెలిపారు.ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ కామేశ్వరి అమ్మవారికి శాకంబరీ దేవిగా అలంకరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.అమ్మవారికి, శ్రీ చక్రానికి శాకాలతోనే అర్చనలు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రత్యేకంగా మూడు రోజులపాటు శాకంబరీ ఉత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. శాకంబరీ దేవి అలంకారంలో అమ్మవారిని పూజించడం వలన సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంటలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,ఆలయ ప్రధానార్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మహానంది పుణ్యక్షేత్రంలో నేటి నుంచి వరుణ యాగం



**మహానంది జూలై 29 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో 3 రోజుల పాటు వరుణ యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి అనావృష్టి నివారణ కోసం దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు వరుణ యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.త్వరగా మంచి వర్షము కురిసి పాడి పంటలకు లోటు రాకుండా ఉండాలని వర్షములు కురవాలనే గురువారం నుంచి నుంచి 3 రోజులపాటు అనగా 30 వ తేదీ నుండి 01.8.2026 వరకు మహానంది క్షేత్రంలో వరుణయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వేదపండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ.మహానంది క్షేత్రంలో వర్షాలు కురవాలని మూడు రోజులపాటు ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.30 వ తేదీ నాడు గణపతి పూజ పుణ్యాహవాచనము కంకణధారణ,కలశ స్థాపన,వరుణ సూక్త పారాయణములులోపలి కోనేరులో జపములు జరుగుతుందన్నారు.31 న కలశార్చనలు, మహాన్యాస రుద్రాభిషేకం, రుద్రహోమం, వరుణానువాక హోమాలు లోపలి కోనేట్లో వరుణ జపములు జరుగుతుందన్నారు.ఆగస్టు 1 వ తేదీన ,ఉదయం. కలశార్చనలు,ఘటాలంకారములు,ఘటావాహన పూజ,అనంతరం చతుర్వేద వారుణ మంత్ర పూర్వకముగా సహస్ర ఘటాభిషేకం జరుగుతుందన్నారు.కావున అన్ని గ్రామాల ప్రజలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వరుణ జపాలను చూసి,వరణమంత్రములను శ్రవణం చేసి ఘటంలో జలాలను మోసి వరుణ దేవుని అనుగ్రహం పొందగలరన్నారు. భక్తులు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వరుణ జపాలను చూసి వరణమంత్రములను శ్రవణం చేసి ఘటంలో జలాలను మోసి వరుణ దేవుని అనుగ్రహం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ పాల్గొన్నారు.

# రేషన్ డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా నిర్వహించాలి...

## తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా, జూలై: 29 :(నంది పత్రిక )** ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల డీలర్లకు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశించిన నిబంధనలను ప్రతి డీలర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రేషన్ సరుకులను పారదర్శకముగా పంపిణీ చేయడంతో పాటు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని కోరారు. ఈ పాస్ యంత్రాలు వియోగం, బయోమెట్రిక్ ధ్రువీకరణ బియ్యము మరియు ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ విధానం, నిల్వల నిర్వహణ, రికార్డులు నిర్వహణ, లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి అన్నారు. అలాగే కార్డుదారులకు మీకు ఫోన్ కాలు వచ్చినప్పుడు కంపల్సరిగా ఒకటి నొక్కండి అని ప్రతి కార్డుదారునికి చెప్పాలి. కొత్తగా వచ్చిన రేషన్ డీలర్లు పరిచయం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ నారా పెద్దన్న, డిప్యూటీ తాసిల్దారులు సత్యదీప్, నాగన్న, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు విడతల వారీ విడుదల అధ్యక్షులు, జేఏసీ, చైర్మన్ బలపనూరు.శ్రీనివాసులు

**బద్వేల్, జులై 29 (నంది పత్రిక )**

బద్వేల్ (ఏ పీ ఎన్ జి జి ఓ)లు హోమ్ లో29.07.26 న బద్వేల్ తాలూకా కార్యవర్గ సమావేశమునిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య

అతిధులుగా, జిల్లా అధ్యక్షులు,

జేఏసీ , చైర్మన్, శ్రీ బలపనూరు

శ్రీనివాసులు గారి అధ్యక్షతన

సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,

మన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ , ఛైర్మెన్, అలపర్తి విద్యాసాగర్ మరియూ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ, బి. వి. రమణ గారి ఆధ్వర్యం లో ప్రతి ఉద్యోగికి న్యాయం జరుగుతుంది, అని, దాదాపు 56,000,కోట్లు బకాయిలు పాతవి చెల్లించారని, 2014 సంవత్సరము ముందు నోటిఫికేషన్ వెలువడి దాదాపు11,000 మంది ఉద్యోగులకు, సిపిఎస్ , నుంచి ఒపీఎస్ , తెచ్చారని,

గురుకులాలకు 60 సంవత్సరాలనుండి నుండి 62 సంవత్సరాలకు పదవీవిరమణ

వయస్సు ను పెంచారని,

ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి

వర్యులు, గౌరవనీయులు,

నారా చంద్రబాబు నాయుడు

11,000 మందికి ఉద్యోగులకు

మేలు కలిగించాడని, మన రాష్ట్ర అధ్యక్షులు, సాగర్ గారి ఆధ్వర్యం లో ఇటీవల గ్రూప్ ఆఫ్

మినిస్టర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి, పి ఆర్ సి , డి ఏ,బకాయిలు, సరెండర్ లీవ్స్, అన్ని కూడాదశలవారిగా విడుదల చేయించేదానికి ప్రయత్నంచేస్తున్నారని అన్ని కూడా

తొందరగా విడుదల అవుతాయని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా ట్రెసరర్ టి. శ్రీనివాసులు, జిల్లా జాయింట్ సెక్రటరీ, డి . పద్మనాభం, బద్వేల్ తాలూకా అధ్యక్షులు టి. నరసింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు ర్ . అమర్ నాథ రెడ్డి, సెక్రటరీ వి. శివరామి రెడ్డి, ట్రెజరర్, కె. రమణ, గౌరవ అధ్యక్షులు సాధువెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు, బి. యంగయ్య, బాలుడు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుక

## భక్తులతో పోటెత్తిన సాయిబాబా అలయాలు





**బనగానపల్లె జులై 29నందిపత్రిక** గురు పౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి బనగానపల్లె పట్టణం అవుకు రోడ్డు ఎస్ ఆర్ బి సి కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ సమర్థ సద్గురు షిర్డి సాయి బాబా ఆలయంలో ప్రముఖులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని తిరుపాల్ రెడ్డి సాయిబాబా వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో షిర్డీ సాయి బాబా సేవా సమితి అధ్యక్షుడు శ్రీ రామ సుబ్రమణ్యం,గుండా బాలాజీ,టీవీ గోపాల్ , ఆయిల్ శ్రీనివాసులు,గోపవరం గోపాల్ రెడ్డి,శివవరం మధు,సమితి సభ్యులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న మంత్రి సతీమణి గురు పౌర్ణమి సందర్భంగా ఎస్ ఆర్ బీసి కాలనీలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.



## రోడ్డు ప్రమాద మృతునికి మాజీ ఎమ్మెల్యే నివాళి



**బనగానపల్లె జూలై 29 నంది పత్రిక** నంద్యాల పట్టణ సమీపంలో అయ్యలూరుమెట్ట దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు పట్టణానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త మధు మృతి చెందగా మరో ఐదు మంది కి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఉదయా నంద ఆసుపత్రికి తరలించగా చనిపోయిన మధు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నంద్యాల జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది.వైసీపీ బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి విషయాన్ని తెలుసుకొని క్షతగాత్రులను, మృతి చెందిన మధు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకొన్నారు.వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,అవుకు పట్టణ మాజీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్ర రెడ్డి మృతునికి నివాళి అర్పించారు.

## అఖిలప్రియకు అధిష్ఠానం సీరియస్ వార్నింగ్..

## భర్త జోక్యంపై చంద్రబాబు ఆగ్రహం!

ఆళ్లగడ్డ నియోజకవర్గ రాజకీయాలు, అహోబిలం దేవాలయ టెండర్ల వివాదంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం తీవ్రంగా స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నియోజకవర్గ వ్యవహారాల్లో ఆమె భర్త భార్గవ్ రామ్ జోక్యం చేసుకోవడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పల్లా స్పష్టం చేసినట్లు తెలిసింది.అహోబిలం ఆలయంలో తలనీలాల కాంట్రాక్ట్ వ్యవహారంలో అఖిలప్రియ జోక్యం చేసుకోవడం, ఆమె భర్త కారణంగా స్థానికంగా మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నాయకులతో విభేదాలు తలెత్తడం వంటి అంశాలపై అధిష్టానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈటీవీ భారత్ కథనం ప్రకారం, ఎమ్మెల్యేగా కేవలం అఖిలప్రియ మాత్రమే బాధ్యతలు చూడాలని, ఆమె భర్త జోక్యం ఎంతమాత్రం ఉండటానికి వీల్లేదని పల్లా కరాఖండిగా చెప్పారు. పార్టీ క్రమశిక్షణను దాటితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా, దివంగత నేతలైన భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల రాజకీయ స్థాయికి తగినట్లుగా పనిచేయాలని, వారి పేరు నిలబెట్టాలని అఖిలప్రియకు పల్లా సూచించారు. పార్టీ సూచనలు తప్పక పాటిస్తానని అఖిలప్రియ హామీ ఇచ్చారు. అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటే పార్టీ పూర్తి అండగా ఉంటుందని పల్లా భరోసా ఇచ్చారు.

# పోరుమామిళ్ల రచయిత బొల్లు రామ్మోహన్‌కు జాతీయ గుర్తింపు

## ఢిల్లీ ఆంధ్రభవన్‌లో 'జాతీయ విశేష ప్రతిభ వాగ్దేవి పురస్కారం' ప్రదానం



**పోరుమామిళ్ల, జూలై29 (నంది పత్రిక)**కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ప్రముఖ రచయిత, సాహితీవేత్త లిబొల్లు రామ్మోహన్‌లికు జాతీయ స్థాయి గౌరవం దక్కింది.జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జూలై 28న ఢిల్లీలోని ఆంధ్రభవన్ లో నిర్వహించిన 'తెలుగు వెలుగు సంబరాలు–2026' కార్యక్రమంలో ఆయనకు ప్రత్యేక ఆహ్వానంతో పాటు 'జాతీయ విశేష ప్రతిభ వాగ్దేవి పురస్కారం' అందజేశారు.తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ఇచ్చారు. పోరుమామిళ్ల ప్రాంత సాహిత్యానికి ఇది దక్కిన మొట్టమొదటి జాతీయ స్థాయి గుర్తింపు కావడం విశేషం..ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు గనుల మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పార్లమెంటు సభ్యులు బీద మస్తాన్ రావు,బంగారు లక్ష్మణ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రవచనకర్త ఆకెళ్ళ విభీషణ శర్మ జాతీయ సాహిత్య పరిషత్ కార్యనిర్వహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాభ్ ఉద్దంరాజు చైతన్య రాజు తుమ్మల పల్లి రామసత్యనారాయణ,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు . అవార్డు అందుకున్న రామమోహన్ ను రచయితలు చెరుకు మహేశ్వర శర్మ, కామని లక్ష్మయ్య,వాసరవేణి పర్శరాములు తదితరులు అభినందించారు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.పురస్కారం అందుకున్న సందర్భంగా బొల్లు రామ్మోహన్ మాట్లాడుతూ, "పోరుమామిళ్ల మట్టి వాసనతో రాసిన వ్యాసాలు, కవితలకు జాతీయ వేదికపై గుర్తింపు రావడం గర్వంగా ఉంది. ఇది నా ఒక్కడి గెలుపు కాదు, మన ప్రాంత సాహిత్యం గెలుపు" అని అన్నారు.మొత్తంగా ఈ అవార్డుతో పోరుమామిళ్ల సాహిత్యానికి జాతీయ గుర్తింపు లభించినట్టయింది. స్థానికులు, సాహిత్యాభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు

## పోరుమామిళ్లలో రూ.25 లక్షలతో మండల షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ



**పోరుమామిళ్ల, జూలై 29: (నంది పత్రిక)** కడప జిల్లా పోరుమామిళ్ల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న మండల షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల పరిషత్‌కు శాశ్వత ఆదాయ వనరులు పెంపొందించడంతో పాటు స్థానిక వ్యాపారులకు మెరుగైన వ్యాపార అవకాశాలు కల్పించడంలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం భాష, రాజశేఖర్, మాజీ సర్పంచ్ చిత్తా రవిప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ విభాగాల నాయకులు చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, రాజీవ్ భాష, ఎంపీటీసీలు ఇషాక్, మహబూబ్ పీర్, వెంకటేశ్వర్లు, రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ రుద్రవరం నాగేంద్రప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, రఘు రెడ్డి, బాలుడు, శివ, చాపాటి సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహానంది దేవస్థానం పాలక మండలి సభ్యుడుగాఎన్నికైన యం. కాశీనాయక్



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మహానంది దేవస్థానం పాలకమండలి సభ్యుడుగా ఎన్నికైన ఆత్మకూరు మండలం, ముష్టపల్లి గ్రామానికి చెందిన మన గిరిజన జాతి ముద్దుబిడ్డ, సౌమ్యుడు, స్నేహశీలి, మృధుస్వభావి, అందరి వాడు, యం. కాశీ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు. అవకాశం కల్పించిన గౌరవనీయులు పెద్దలు శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి గిరిజనుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఏపీ యూఎస్) ఆళ్లగడ్డ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమివేడుకలు.



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 29 నంది పత్రిక** గురు పౌర్ణమి వేడుకలు పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ( ఏపీయూఎస్)కార్యాలయంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా.జిల్లా గౌరవాధ్యక్షులు వి సుధాకర్ రావువేదవ్యాసుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వ్యాస మహర్షి వేదాలను నాలుగు భాగాలుగా విభజించి మానవుడు జీవితం ఎలా గడపాలో తెలిపిన గొప్ప మహర్షి అని తెలిపారు .మానవుడు సమాజములో అనుసరించవలసిన ధర్మములను తను రచించిన అష్టాదశ పురాణాల ద్వారా లోకానికి తెలియజేశారు అని తెలిపారు.తర్వాత మండల అధ్యక్షులు కే సంజీవరావు గారు మాట్లాడుతూ వ్యాస మహర్షి జయంతి ని గురుపౌర్ణమి గా జరుపుకుంటారని , ఈ ఆచారం అనాదికాలముగా వస్తున్నదని తెలిపారు. ముఖ్య వక్తగా పాల్గొన్న సి రామకృష్ణ ,జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సంయోజక్ మాట్లాడుతూ మానవాళి సుఖంగా ఆనందంగా ఉండాలని దానికి అవసరమైన ధర్మాలను తన భవద్గీత ద్వారా తెలిపారని చెప్పారు.ఇతరులకు హాని కలిగించకుండా జీవించడమే పరమధర్మము అని తెలిపారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రుద్రవరం మండలం టీ .లింగందిన్నె ,మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి పదవీ విరమణ చేసిన పి విశ్వనాథ రెడ్డి మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , ఆళ్ళగడ్డ లో సాంఘిక ఉపాధ్యాయులుగా సేవలందించి పదవీ విరమణ చేసిన కె ప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘానికి విశేష సేవలందించిన టి. వి.రమేష్ సుఘనంగా మెమెంటో,శాలువాలతో సత్కరించడం జరిగింది ఉపాధ్యాయులు , తిమ్మారెడ్డి ,బుచ్చిబాబు ,లక్ష్మి రెడ్డి గంగాధర్, విప్రనారాయణ ఆచారి,,మల్లికార్జున రాజు రామాంజనేయులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణిమ సందర్భంగా వృక్ష యజ్ఞం ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ..



**ఆళ్లగడ్డ, ప్రతినిధి జులై 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణిమ పర్వదినం సందర్భంగా వృక్షయజ్ఞం సొసైటీ వ్యవస్థాపకురాలు లావణ్య ఆధ్వర్యంలో ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ వృక్షయజ్ఞం సొసైటీ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మొక్కలను విరివిగా నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. సొసైటీ వ్యవస్థాపకురాలు లావణ్య మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే పెద్ద సంఖ్యలో మొక్కల పంపిణీ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ రోజు గురు పౌర్ణిమ సందర్భంగా భక్తులకు తులసి, బిల్వం, ఉసిరి తదితర మొక్కలను అందజేయడం జరిగిందని తెలిపారు. మొక్కల దానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని లావణ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి సొసైటీ సభ్యులు శశికళ, శివలక్ష్మి, తేజ, స్వర్ణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు తక్షణ చర్యలు...!



**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**
**వినతిపై మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్**
**కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన**
**విద్యార్థులకు మెరుగైన వసతులు**
**కల్పిస్తామని కలెక్టర్ హామీ**

**మైదుకూరు బ్యూరో చీఫ్, జూలై 29 నంది పత్రిక:** మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, మౌలిక వసతుల కొరతపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వెంటనే స్పందించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి మేరకు.. బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను స్వయంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కళాశాలలో తరగతి గదులు, ప్రయోగశాలలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసర ప్రాతిపదికన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కళాశాల భవనాల దయనీయ పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న నూతన పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విడుదలతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో విద్యార్థులు ఎన్నో ఇబ్బందుల మధ్య విద్యాభ్యాసం కొనసాగించడం బాధాకరమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను తక్షణమే కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థను దశలవారీగా బలోపేతం చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలి: మండ్ల శివశంకర్ రెడ్డి.

## అక్నాలెడ్జ్‌మెంట్‌ను పిఎసిఎస్ సీఈవో కి సమర్పించాలి.

**వెలుగోడు, జులై 29 (నంది పత్రిక):** పంట రుణాలు తీసుకున్న అప్పుదారులందరూ తమ పంటలకు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని వెలుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు మండ్ల శివశంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వెలుగోడు సహకార సంఘం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సహకార సంఘం ద్వారా క్రాప్ లోన్ (పంట రుణాలు) పొందిన రైతులు తమ పంట భద్రత కోసం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన లేదా వాతావరణ ఆధారిత పంట బీమా పథకం కింద నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు వెంటనే తమ సమీపంలోని డిసిసిబి బ్రాంచ్ మేనేజర్‌ను కానీ, లేదా పిఎసిఎస్ కార్యాలయంలో కానీ సంప్రదించి పంట బీమా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఇదివరకే పంట బీమా నమోదు చేసుకున్న రైతులు, దానికి సంబంధించిన అక్నాలెడ్జ్‌మెంట్ (రసీదు) కాపీని తీసుకొచ్చి పిఎసిఎస్ సీఈఓ జంబులయ్య కి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లినప్పుడు రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ బీమా సౌకర్యం కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క రైతు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సహకార సంఘం సీఈఓ జంబులయ్య, సంఘం సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# స్మార్ట్ కిచెన్లతో మధ్యాహ్న భోజన పథకంలో నూతన అధ్యాయం..!





## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి దేశానికే ఆదర్శంగా జిల్లాలో విజయవంతంగా అమలు చెన్నూరు మండలం కొత్తపేట జెడ్పి హైస్కూలు స్మార్ట్ కిచెన్, మైదుకూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిశీలన

**కడప, బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రిక** ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పరిశుభ్రమైన, వేడివేడి భోజనం అందించడమే లక్ష్యంగా.. గతంలో వంట ఏజెన్సీల నిర్వహణలో ఎదురైన లోపాలను అధిగమిస్తూ.. జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ మధ్యాహ్న భోజన పథకంలో గుణాత్మక మార్పుకు నాంది పలుకుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం చెన్నూరు మండలం కొత్తపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణ, అమలు తీరును, అలాగే మైదుకూరు మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తపేట జెడ్పి ఉన్నత పాఠశాలలోని స్మార్ట్ కిచెన్‌ను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యాధునిక సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం చిన్నచిన్న వంట ఏజెన్సీల నిర్వహణలో ఉండడంతో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిమాణం, సమయానికి సరఫరా వంటి అంశాల్లో కొన్ని సమస్యలు ఎదురయ్యేవని అన్నారు. ఆ పరిస్థితులకు పూర్తిగా స్వస్తి పలికేలా జిల్లాలో వినూత్నంగా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో స్మార్ట్ కిచెన్ల ద్వారా రోజుకు దాదాపు 35 వేల మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పోషక విలువలు కలిగిన వేడివేడి తాజా భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ వ్యవస్థను మరింత విస్తరించి జిల్లాలో రోజుకు సుమారు లక్ష మంది విద్యార్థులకు స్మార్ట్ కిచెన్ కేంద్రాల నుంచి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించే బృహత్తర కార్యక్రమాన్ని విస్తరించనున్నామని వెల్లడించారు. స్మార్ట్ కిచెన్లలో ఆధునిక యంత్రాలతో పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆహార తయారీ నుంచి పాఠశాలలకు చేరే వరకు ప్రతి దశలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఇంటి భోజనాన్ని తలపించేలా రుచికరమైన, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల విజయవంతమైన నిర్వహణలో మహిళా సంఘాల పాత్ర ప్రశంసనీయమని కలెక్టర్ అన్నారు. వారి సమర్థ నిర్వహణ వల్ల వ్యవస్థ సమర్థవంతంగా కొనసాగుతోందని, విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందుతున్న సూచనలను పరిగణనలోకి తీసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పాఠశాల భవనాలను.. స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలను విద్యార్థులు, అధ్యపకులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండపేట కార్యక్రమమంలో.. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, కడప ఆర్డీవో మురళి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, పీఆర్ ఎస్ఈ మద్దన్న, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, పీఆర్, ఎస్ఎస్ఏ, ఎంపీడీవోలు, ఎంఈఓలు, కిచెన్ మేనేజర్లు, ఫుడ్ ట్రక్కు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల రైతుల నిరీక్షణకు తెర...!





## తిప్పిరెడ్డిపల్లెముదిరెడ్డిపల్లె రైతుల కల సాకారం ఎమ్మెల్యే తోకలిసి రూ. 8.90 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన మైదుకూరు వ్యవసాయ రంగంలో కొత్త అధ్యాయం : ఎమ్మెల్యే

**మైదుకూరు, బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రిక** దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లె గ్రామాల రైతుల కలను సాకారం చేసే దిశగా.. మైదుకూరు నియోజకవర్గంలో మరో చారిత్రాత్మక ఘట్టానికి నాంది పలికామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం మైదుకూరు నియోజకవర్గంలో రూ. 8.90 కోట్ల వ్యయంతో చేపట్టిన తిప్పిరెడ్డిపల్లె ముదిరెడ్డిపల్లె ఎత్తిపోతల పథకం పనులకు.. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంతోషమే ప్రభుత్వ విజయానికి నిజమైన కొలమానమని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ?.90 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే.. రెండు గ్రామాల చెరువులు సమృద్ధిగా నీటితో నిండటమే కాకుండా, వేలాది ఎకరాల ఆయకట్టు భూములకు శాశ్వత సాగునీటి వసతి కల్పించనుందని తెలిపారు. వర్షాలపై ఆధారపడే పరిస్థితి తగ్గి, రైతులు ఏడాది పొడవునా వివిధ పంటలను సాగు చేసే అవకాశం లభిస్తుందని చెప్పారు. దీని వల్ల పంటల ఉత్పాదకత పెరగడంతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని వివరించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ పాలనకు ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వసతుల కల్పన, చెరువుల పునరుద్ధరణ, నీటి నిర్వహణ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా అమలు చేస్తోందన్నారు. రైతుల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ ఎత్తిపోతల పథకం కూడా అలాంటి ప్రజాపయోగకరమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుందన్నారు. మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లె గ్రామాల రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు నేడు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు పడిందన్నారు. మైదుకూరు వ్యవసాయ రంగంలో కొత్త అధ్యాయం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధిలో సాగునీటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న ఎమ్మెల్యే, ఈ పథకం ద్వారా రైతులకు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా రైతుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

అంతకుముందు.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లు.. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇద్దరూ స్వయంగా జేసీబీ యంత్రంపైకి ఎక్కి పనులను ప్రారంభించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వేగంగా అమలవుతున్నాయనే సందేశాన్ని ఈ దృశ్యం ప్రజలకు అందించింది. కార్యక్రమానికి హాజరైన రైతులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, "దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న మా గ్రామాల రైతుల కల నేడు నిజమైంది. ఈ ప్రాజెక్టును మంజూరు చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారికి జీవితాంతం రుణపడి ఉంటాం" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, జలవనరుల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామాల పెద్దలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రిక** తిరుపతి నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత కోసం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద 2.5 కోట్లతో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను బుధవారం ఉదయంఎ ఎం.ఎస్. సుబ్బలక్ష్మి కూడలిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. దీనితో నగరంలోని 11 ప్రధాన సర్కిల్స్ లో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాయి. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నూతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా టూ వీలర్స్ ట్రాఫిక్ సిగ్నల్స్ కు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన కోరారు. అలాగే ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు సిగ్నల్స్ పాటించి ఎటువంటి అప్పాయాలు జరగకుండా సహకరించాలని ఆయన కోరారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సిగ్నలింగ్ వ్యవస్థ కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం కావడం వల్ల ఆటోమేటిక్ గా సిగ్నల్ జంప్ అయితే బిల్లులు పడతాయని ఆయన గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కొండయ్య, భక్తవత్సలం, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ ఈ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ. రవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి, గోమతి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



## గురు బోధనలను ఆచరించడమే నిజమైన భక్తి: గుజ్జుల గౌరీశ్వర నాయుడు

### నెహ్రూనగర్ గ్రామంలో వైభవంగా గురువు పౌర్ణమి వేడుకలు.



**నందికొట్కూర్ జులై 29( నంది పత్రిక)** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో బుధవారం గురు పౌర్ణిమ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు అతిథిగా హాజరై పూజలో పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువును కేవలం పూజించడం మాత్రమే కాకుండా, గురువు బోధించిన ఆదర్శాలను జీవితంలో ఆచరించడమే నిజమైన గురుభక్తి అని అన్నారు. శ్రీ సాయిబాబా బోధించిన "శ్రద్ధాసబూరి" సిద్ధాంతాలు ప్రతి మనిషి జీవితానికి దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రేమ, సేవ, కరుణ, మానవత్వం వంటి విలువలను అలవర్చుకొని సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. గురు పౌర్ణిమ సందర్భంగా ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొని, శ్రీ సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు పిట్టల గంగన్న, జంపుల వెంకటేశ్వర్లు, గుండపోలు రవీంద్రారెడ్డి, మంగలి దామోదర్, సురేష్ గుప్తా తదితరులను ఆయన అభినందించారు. మహోత్సవానికి సహకరించిన దాతలను నిర్వాహకులు ప్రత్యేకంగా కొనియాడారు. సప్లయర్ సామాన్ల దాత రవీంద్రగాడు, పాయసం దాత కీర్తిశేషులు గోపాలు సంస్మరణార్థం వారి కుటుంబ సభ్యులు, గొల్ల మౌలాలి, డెకరేషన్ దాత కట్టుబడి యూత్, అన్నదాతలుగా నెహ్రూనగర్, ముచ్చుమర్రి, కొణిదేల, నాగటూరు గ్రామాల ప్రజలు, పూల దాత సూగూరు నాగార్జున, పెరుగన్నం దాత జంపుల శ్రీనివాసులు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాయిబాబా సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురు పౌర్ణిమ మహోత్సవాలను నెహ్రూనగర్ శ్రీ సాయిబాబా సేవా సమితి సభ్యులు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## వర్షాభావ పరిస్థితులకు అనుకూలంగా పంటలు సాగు చేసుకోవాలి... వ్యవసాధికారి జి సుమతి.



**రుద్రవరం ప్రతినిధి జులై 29 (నంది పత్రిక):** రైతులు ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులకు అనుకూలంగా పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి సుమతి తెలిపారు. బుధవారం ఆమె మండలంలోని చిన్నకంబలూరు, అప్పనపల్లె గ్రామాల లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎల్-నినో పై అవగాహన కల్పిస్తూ, ఎల్-నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు, తీవ్రమైన ఎండలు, నీటి వనరుల కొరత ఏర్పడి పంట దిగుబడులలో తగ్గుదల వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు భారీగా నీరు అవసరమయ్యే వరి మరియు మొక్కజొన్న సాగును పూర్తిగా నివారించి, నీటి అవసరం చాలా తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మినుములు,కందులు, ఆముదం మరియు చిరుధాన్యాలు వంటి పంటల వైపు మళ్ళాలని ఆమె కోరారు. ఈ వాతావరణ పరిస్థితులను తట్టుకుని రైతులు నష్టాల నుండి కోలుకోవడానికి పంట బీమా అత్యంత కీలకమని, దీనికోసం వాతావరణ ఆధారిత పంట బీమాకు జూలై 31 చివరి తేదీ అని, అలాగే వరి పంటకు ఆగస్టు 15, 2026 చివరి తేదీ అని తెలిపారు కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా పంట బీమాను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భాగంగా హెచ్ ఏశ్రీకాంత్ ఏ హెచ్ ఏ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.



**చాగలమర్రి జూలై 29 నంది పత్రిక** గురు పౌర్ణమి పండుగ పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో బుధవారం గురు పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే లేచి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా భక్తులు జోలెలు పట్టుకొని బిక్షం స్వీకరించి అమ్మవారి శాల నుంచి బాబా సంకీర్తనలతో సాయిబాబా ఆలయం వరకు బిక్షం స్వీకరిస్తూ వచ్చారు. ఈ సందర్భంగా వెంకట నరసింహ శాస్త్రి సాయిబాబా జీవిత చరిత్ర ప్రసంగించారు. భక్తులతో సాయి సత్య వ్రతం నిర్వహించారు. పుష్పలంకరణ చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, విజయలక్ష్మి, వెంకటరమణ, కాంచన, సుంకు జనార్ధన్, లక్ష్మీనారాయణ, బాలాజీ, వినోద్, బొడ్డు విజయభాస్కర్ రెడ్డి, నాగేశ్వరి, సుప్రజ, మంజుల, అనూష వైష్ణవి సురేఖ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో శాఖాంబరి దేవిగా కాళికామాత అమ్మవారు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 29 నందిపత్రి** ఆషాఢమాస పౌర్ణమి తిథి పురస్కరించుకొని ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కాళికా మాత ఆలయంలో శాఖంబరి అలంకారం కనుల పండుగగా నిర్వహించారు అర్చకులు చంద్రశేఖర్ ఆచార్యులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు . జగన్మాత సాక్షాత్తూ ఇక్కడే వచ్చి కూర్చొని కొలువుతీరినట్టుగా ఉంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**యువతను మత్తు వ్యసనాల నుంచి కాపాడేందుకు క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల బ్యూరో/క్రైం , జూలై 29(నంది పత్రిక):- జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై కలెక్టర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల నియంత్రణపై క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులను విశ్లేషించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని పోలీసు, ఎక్సైజ్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే మాదకద్రవ్యాల నియంత్రణలో ఆశించిన ఫలితాలు సాధించవచ్చున్నారు. యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు, ఈగల్ బృందాలు, పోలీసు సిబ్బంది ద్వారా నిరంతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నందికొట్కూరు జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల మెగా పేరెంట్-టీచర్ సమావేశానికి శికారిపేటకు చెందిన పలువురు విద్యార్థినులు గైర్హాజరు కావడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. వారి గైర్హాజరుకు గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రతి ఇంటిని సందర్శించి విద్యార్థుల విద్యా పరిస్థితులపై నివేదిక సమర్పించాలని విద్యాశాఖ అధికారులను, అక్రమ మద్యం తదితర నిషేధిత కార్యకలాపాలపై వివరాలు సేకరించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. గత నాలుగేళ్లలో 260 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 374 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్ టెస్టింగ్ కిట్లు, ప్రత్యేక తనిఖీలు, కంబింగ్ ఆపరేషన్లు, పాఠశాలల పరిసరాల్లో నిఘా, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామని, బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైళ్లలో స్నిఫర్ డాగ్స్ సహాయంతో విస్తృతంగా తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ 1972కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

ఎక్సైజ్ అధికారులు నాటుసారా, అక్రమ మద్యం రవాణాపై జీరో టాలరెన్స్ విధానంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు డీ-అడిక్షన్,

పునరావాస చర్యలను కూడా చేపడుతున్నట్లు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, ఎస్‌డీపీఓలు, ఎక్సైజ్, విద్య, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన నివాస విద్యతో బాలికల సాధికారతకు కృషి చేయాలి

**బాలికల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలి**

**కేజీబీవీల్లో నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన భోజనం, భద్రత, పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో, జూలై 29(నంది పత్రిక):- కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుతున్న బాలికలకు నాణ్యమైన నివాస విద్యను అందించి, వారిని అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు ప్రతి ఉపాధ్యాయుడు, అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో "ఎంపవరింగ్ గర్ల్స్ త్రు క్వాలిటీ రెసిడెంటిల్ ఎడ్యుకేషన్ " అంశంపై జిల్లా విద్యాశాఖాధికారి, కేజీబీవీ ఇన్‌చార్జి జనార్ధన్ రెడ్డి, కేజీబీవీ సీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ, వెనుకబడిన, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన బాలికలు, చదువు మధ్యలో మానేసిన విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విద్యార్థినికి సురక్షితమైన, సౌకర్యవంతమైన, ఆప్యాయతతో కూడిన నివాస వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. బాలికలను ప్రేమ, ఆప్యాయతలతో ఆదరించడంతో పాటు వారి తల్లిదండ్రులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. దీనివల్ల విద్యాసంస్థలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం, సానుకూల అభిప్రాయం పెరుగుతుందన్నారు. హాస్టల్‌లో విద్యార్థినులు ఎదుర్కొనే ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేలా భరోసా కల్పించాలని ఆదేశించారు. కేజీబీవీ సూపర్వైజర్లు, ప్రిన్సిపాళ్లు విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమయానికి పరిశుభ్రమైన, పోషకాహారం కలిగిన భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కోడిగుడ్లు, చిక్కీలు తదితర ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సరఫరా చేయాలని, వంటకు ఉపయోగించే పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ ఉంచాలని సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి కేజీబీవీలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కేజీబీవీలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, అనుమతి లేని వ్యక్తులను హాస్టళ్లలోకి ప్రవేశించనివ్వకూడదని ఆదేశించారు. విద్యార్థినుల సంరక్షణ బాధ్యతలు నిర్వహించే సిబ్బంది ఫొటోలతో కూడిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్రతి తరగతికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, విద్యార్థినుల తల్లిదండ్రుల మొబైల్ నంబర్లను నమోదు చేసి వారితో నిరంతర సమన్వయం కొనసాగించాలని తెలిపారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, హాజరు, ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఉన్నత విద్యాభ్యాసం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. చదువులో వెనుకబడిన బాలికలను గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. జిల్లాలో టీనేజ్ గర్భధారణలు అధికంగా ఉన్న నేపథ్యంలో బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థినులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో బోధన కొనసాగించాలని, జిల్లాకు మరిన్ని "షైనింగ్ స్టార్" అవార్డులు వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ సూపర్వైజర్లు, ప్రిన్సిపాళ్లు విద్యార్థినుల సంక్షేమం పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అధికారులు, విద్యాశాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూల్ సిటీ నంది పత్రిక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిధిలో బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ**"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెళగల్ మండల టీడీపీ కన్వీనర్ చంద్రశేఖర్ ,సొసైటీ బ్యాంకు చైర్మన్ తిమ్మప్ప,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జీలు, స్థానిక నాయకులు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దమ్మనపల్లిలో ఇంటింటి ప్రచారంతో టీడీపీ శ్రేణుల సందడి



పోరుమామిళ్ల, జూలై 29 (నంది పత్రిక):బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి పంచాయతీ 48వ బూత్ పరిధిలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ యువనాయకుడు చెరుకూరి రవి కుమార్ నాయుడు, పోరుమామిళ్ల మండల టీడీపీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీస్సులు, సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మనపల్లి పంచాయతీ నాయకులు శంకర్ రెడ్డి, వై. శ్రీనివాసులు, పీ. పుల్లయ్య, వై. సుబ్బరాయుడు, చెన్నయ్యతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదరాబాద్‌లో రియల్ బూమ్.. కానీ అందుబాటు ధరలే అసలు సవాల్!

హైదరాబాద్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ మార్కెట్ దేశంలోనే అత్యంత పటిష్ఠమైన మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) సృష్టిస్తున్న ఉద్యోగాలు, విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల కన్నా సొంత అవసరాల కోసం ఇళ్లు కొనే (ఎండ్-యూజర్స్) వారి సంఖ్య పెరగడం వంటివి ఈ వృద్ధికి ఊతమిస్తున్నాయి. అయితే, మరోవైపు అమాంతం పెరిగిన ధరలు మధ్యతరగతి వర్గానికి గృహాలను దూరం చేస్తూ, అందుబాటు ధరల విషయంలో తీవ్రమైన సవాలు విసురుతున్నాయి. విక్రయాలపై ఇటీవల వెలువడిన గణాంకాలు కూడా మిశ్రమ ఫలితాలను చూపుతున్నాయి. 2025 మూడో త్రైమాసికంలో నగరంలో ఇళ్ల ధరలు ఏడాది ప్రాతిపదికన సుమారు 13 శాతం పెరిగాయి. ప్రస్తుతం సగటున చదరపు అడుగు ధర రూ.6,700 నుంచి రూ.8,200 మధ్య ఉండగా, ప్రీమియం ప్రాంతాల్లో ఇది ఇంకా అధికంగా ఉంది. 2026 ప్రథమార్ధానికి సంబంధించి ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థలు భిన్నమైన గణాంకాలను వెల్లడించాయి.

## డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించాలి

**ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో, జూలై 29(నంది పత్రిక):- డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన రోగులకు ఎలాంటి రుసుము వసూలు చేయకుండా అన్ని వైద్య సేవలను పూర్తిస్థాయిలో ఉచితంగా అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి సంబంధించి జిల్లా డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ (డీడీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డియంహెచ్ఓ డా. వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా. ఓ. లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ రూపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా భారీ మొత్తంలో నిధులు వెచ్చిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో పథకం కింద చికిత్స పొందే ప్రతి రోగికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని ఆసుపత్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో చేరిన ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, రోగులకు అవసరమైన అన్ని వైద్య సేవలను నిబంధనల ప్రకారం పూర్తిగా ఉచితంగా అందించాలని ఆదేశించారు. రోగుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా చికిత్స అందించడం ప్రతి ఎంప్యానెల్డ్ ఆసుపత్రి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. పథకం నిబంధనలు ఉల్లంఘించి పేదల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే సంబంధిత ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద కన్సల్టేషన్, అవసరమైన వైద్య పరీక్షలు, అత్యవసర వైద్య సేవలు తదితర అన్ని సేవలను రోగులకు పూర్తిగా ఉచితంగా అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు.

## ముద్దవరం గ్రామంలో ఎస్సీ మాదిగలకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.




బేతంచెర్ల జులై 29 ( నందిపత్రిక ). పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ముద్దవరం ఎస్సీ కాలనీలో ఎంఆర్పిఎస్ ఉద్యమ ఫలితంగా తాగునీటి బోరు ఏర్పాటు చేయడమైనది..ఎన్నో ఏళు ్లగా గ్రామంలో ఉన్న ఎస్సి మాదిగలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎంఆర్పిఎస్ చూపించడ మైనది..సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.త్రాగునీటి విషయంలో కలిసి పోరాడిన ముద్దవరం గ్రామ ఎస్సీ మాదిగల నా రక్త బంధువులకు అందరికీ, ఉద్యమ నమస్కారాలు ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జి రామతీర్థం శేషు మాదిగ మరియు ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జి వల్లంపాటి అనిల్ మాదిగ తెలియ జేశారు

## తేజ నాయక్, జగదీశ్వరిని అభినందించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల బ్యూరో, జూలై 29(నంది పత్రిక):- భూటాన్‌లో ఆగస్టు 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్లో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైన కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం గుడంబాయి తాండకు చెందిన తేజ నాయక్, నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన జగదీశ్వరిలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం జిల్లాలకు గర్వకారణమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని, భూటాన్‌లో జరిగే పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తేజ నాయక్ చిన్ననాటి నుంచే గోల్ షాట్ బాల్ క్రీడపై ఆసక్తి పెంచుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చాటుతూ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా జగదీశ్వరి కూడా జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారత జట్టులో స్థానం సంపాదించడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమన్నారు. ఇద్దరు క్రీడాకారులు నిరుపేద కుటుంబాలకు చెందినవారని, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, స్పాన్సర్లు ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమాజం నుంచి లభించే ప్రోత్సాహం మరింత మంది గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నంద్యాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు - కిట,కిట లాడిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాలు. దేవాలయాల్లో సేవచేసిన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు.



నంద్యాల సిటీ బ్యూరో జులై 28 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లాలో బొమ్మల - సత్రంలో,విశ్వనగర్,నాగుల కుంట రోడ్డులో వెలసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తుల తో కిటకిట లాడాయి .గురు పౌర్ణమి సందర్భంగా విశేషంగా జన సందడి తో అద్భుతంగా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో శ్రీ శిరిడి సాయిబాబాను విశేషంగా భక్తి - శ్రద్ధలతో పూజించటం జరిగినది. భక్తులు విశేషంగా వారి భక్తిని చాటుకున్నారు. నంద్యాల జిల్లాలో కనివిని ఎరుగని రీతిలో ఈ మందిరం చాలా అద్భుతంగా ఉండటం విశేషం. ఈ క్షేత్రాన్ని చూడటానికి భక్తులు రావడం విశేషం. ఈ క్షేత్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కిట - కిట లాడినది. ముఖ్యంగా ఈ క్షేత్రం నందు శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల యందు చీ.జ.జ. విద్యార్థులు, .పోలీసు సిబ్బంది చురుకైన పాత్రను పోషించారు. తదుపరి క్షేత్రం లో భక్తులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగినది. భక్తులు విశేషంగా స్వామివారిని దర్శించుకున్న తర్వాత చక్కగా అన్నప్రసాదం స్వీకరించడం జరిగినది. దేవాలయాల కమిటీ కమిటీ - సిబ్బంది అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. శ్రీ సాయిబాబా దేవాలయాల్లో ప్రజలు,ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామివారి పల్లకి సేవలో భక్తులు అధికంగా పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ..!

### 'ఉమెన్ ఫస్ట్' ప్రచారాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాలి
### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రిక** మహిళల ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనత నివారణ, మాతా శిశు సంక్షేమం వంటి అంశాల్లో.. ప్రతి గ్రామంలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా 'ఉమెన్ ఫస్ట్' ప్రచార కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జేసీ డా. నిధి మీనాతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులతో 'ఉమెన్ ఫస్ట్' కార్యక్రమ అమలు కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యాభివృద్ధే కుటుంబం, సమాజం, భావితరాల అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొంటూ.. వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో బాలికలు, గర్భిణులు, బాలింతలు, పునరుత్పత్తి వయస్సు మహిళలు, రజోనివృత్తి అనంతర మహిళలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. రక్తహీనత నివారణ, యుక్తవయస్సులో గర్భధారణ నియంత్రణ, గర్భిణుల ఆరోగ్య పర్యవేక్షణ, తక్కువ బరువుతో శిశువుల జననాల తగ్గింపు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో మహిళలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలుగు భాషలో సమాచార పుస్తకాలు, పోస్టర్లు, ఆడియో విజువల్ ప్రచార సామగ్రి సిద్ధం చేసి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలు, గ్రామ ఆరోగ్యపోషకాహార దినోత్సవాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సచివాలయాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించేందుకు ప్రత్యేక న్యూట్రిషన్ సెల్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి నెలా నిర్దేశిత సూచికలను సమీక్షిస్తూ కార్యక్రమ పురోగతిని అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో ఆరోగ్య పరీక్షలు, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్, కమ్యూనిటీ తోటల ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు ఒకే కమాండ్ వ్యవస్థతో అన్ని శాఖలు సమన్వయంగా పనిచేస్తే మహిళల ఆరోగ్య సూచికల్లో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, మహిళల సాధికారతతో పాటు ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు ప్రొఫెసర్లు వర్చువల్ గా హాజరవ్వగా.. ఐసిడిఎస్ పీడి రమాదేవి, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఇంచార్జి డిఎంహెచ్ఓ రవిబాబు, ఏపిసి ఎస్ఎస్ఏ అనురాధ, డిఎవో శంశుద్దీన్, వైద్యులు, న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి:

### - ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్.




రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన తరగతుల వసతిగృహాల మూసివేత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కడప నగరం ఓం శాంతి నగర్ లోని ఏ.ఐ.ఎస్.బి కార్యాలయంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 54 వెనుకబడిన తరగతుల వసతి గృహాలను మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దుర్మార్గం అని వారు అన్నారు. వెనుకబడిన వసతిగృహాలలో రెగ్యులర్ వార్డెన్ లను నియమించకుండా ఇంచార్జ్ లతో కాలం గడుపుతూ హాస్టల్స్ పై సరైన పర్యవేక్షణ లేకుండా విద్యార్థులు లేరు అనే సాకుతో హాస్టల్స్ మూసివేసి రాష్ట్ర వ్యాప్తంగా 10 నూతన రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి విదార్థులను మెర్జ్ చేసి 54 హాస్టల్స్ మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వారు అన్నారు. బి.సి వసతి గృహాలలో కాళిగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేసి ప్రతి హాస్టల్ కి రెగ్యులర్ వార్డెన్ ను నియమించకుండా హాస్టల్స్ మూసివేసి విద్యార్థుల సంక్షేమం బాధ్యలతల నుండి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకునేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బి.సి విద్యార్థులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేసి ప్రతి హాస్టల్స్ కి రెగ్యులర్ వార్డెన్ లను నియమించి విద్యార్థులకు అండగా నిలబడాలని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 నూతన రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటును స్వాగతిస్తామని కానీ ఆ సాకుతో 54 హాస్టల్స్ మూసివేస్తామంటే మాత్రం ఊరుకోబోమని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోకుంటే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు సుమంత్, అఖిల్, చరణ్ లు పాల్గొన్నారు.

# ఆదోనికి 'లోకేష్' ఆగమనం.. జనజాతరగా స్వాగతం!







### అభినందనల వెల్లువ.. కోలాహలంగా హెలిప్యాడ్ ప్రాంగణం
### ఘనంగా ఆహ్వానించిన మంత్రి టి.జి.భరత్, కలెక్టర్, ఎస్పీ & కూటమి నాయకులు

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్‌డీ), ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదోని పర్యటన అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. బుధవారం ఆదోనికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు జిల్లా ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికాయి.

**హెలిప్యాడ్ వద్ద కోలాహలం:** పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్ వద్దకు మంత్రి నారా లోకేష్ హెలికాప్టర్‌లో చేరుకున్నారు. హెలికాప్టర్ ల్యాండ్ కాగానే పరిసర ప్రాంగణమంతా నాయకులు, కార్యకర్తల ఈలలు, కేరింతలతో మారుమోగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పోటీపడి మంత్రికి పూలబొకేలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

**తరలివచ్చిన అధికారులు & ప్రజాప్రతినిధులు:** మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ జయనాగేశ్వర రెడ్డి ప్రముఖంగా ఉన్నారు.

**కూటమి నేతల సందడి:** ఈ స్వాగత కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జోన్-5 ఇన్‌చార్జి పి. శ్రీనివాస రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ బాషా, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పాల్గొన్నారు. వీరితో పాటు ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి, మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జ్ సురేష్, ఆదోని జనసేన ఇన్‌ఛార్జ్ మల్లప్పలతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## డీఎస్సీ అంటే వైసీపీలో డైరెక్ట్ స్కాం అండ్ క్రైమ్.

### డీఎస్సీ అంటే టీడీపీ లో డిస్టిక్ సెలక్షన్ కమిటీ.
### డీఎస్సీ ఉద్యోగాలు సృష్టించాలంటే టిడిపికే సాధ్యం.
### ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** 2024 సార్వత్రిక ఎన్నికల్లో డీఎస్సీ ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట ఇచ్చినారు మాట ప్రకారం 15 నెలలోనే డీఎస్సీ ఉద్యోగాలు దాదాపు 16 వేల పైగా ఇచ్చినారు, దేశంలో నిరుద్యోగులకు ఉద్యోగం సృష్టించాలంటే అది కేవలం విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రం సాధ్యం అంతేకాదు కానిస్టేబుల్ 6000 ఉద్యోగాలు ఇచ్చినారు ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థి పట్ల ఉపాధ్యాయుల పట్ల ఎంతో క్రమశిక్షణంగా నడుచుకుంటున్నారు, ఇది చూసి ఓర్చుకోలేక ప్రతిపక్ష హోదా లేని గొడ్డలి పార్టీ నాయకులు బురద చల్లుతున్నారు, నిరుద్యోగుల పట్ల విశ్వాసం లేని నాయకులు ఈరోజు బయటికి వచ్చి ఉద్యోగం తీసుకున్న ఉపాధ్యాయుల కడుపు కొడుతున్నారు, డీఎస్సీ లో అన్యాయం జరిగిందని కోర్టుకు వెళ్ళినారు కానీ న్యాయస్థానం దీన్ని కొట్టేసింది అయినా సిగ్గు లేకుండా ఏదేదో మాట్లాడుతున్నారు, ఇది సరైన పద్ధతి కాదు, 2019 నుంచి 2024 వరకు ఒక్క డీఎస్సీ ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం చేసిన దుర్మార్గ పాలన వైసిపి పార్టీది కాదా, మన యువగళం నాయకుడు విద్యా మరియు ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారు ఎన్నో పెట్టుబడులు చేస్తున్నారు యువతకు ఉద్యోగాలు సృష్టించడంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది, ఇది చూసి గొడ్డలి పార్టీ నాయకులు తమ పార్టీ వైపు ప్రజలు చూడరని తెలుసుకొని తప్పుడు ప్రచారానికి నాంది పలుకుతున్నారు, ప్రజలు గోడ్డలి పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో లేరు అని ఘాటుగా స్పందించారు, డీఎస్సీ లో అవక తవ్వకాలు జరిగాయని అపద్ధపు నిందలు వేయకుండా మన లోకేష్ చర్చకు బహిరంగంగా సవాలు విసిరినారు దమ్ముంటే మీ నాయకుడు సిద్ధమా వైసిపి గొడ్డలి పార్టీ నాయకులకు డైరెక్ట్ స్కామ్ అండ్ క్రైమ్ తప్ప ప్రజలకు మేలుకోరే ప్రయోజనాలు చేసినారా, పరదాలు లేకుండా బయటికి రాని మీ నాయకుడు ప్రజలకు మేలుకోరే పని ఎందుకు చేస్తాడు, ఈరోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదిస్తే స్వచ్ఛందంగా ప్రజల మధ్యనే ప్రజల కోసమే పనిచేస్తున్నారు, రాష్ట్రంలో గంజాయి కబ్జా స్కాము క్రీము తప్ప గొడ్డలి పార్టీకి ఇంకేం తెలుసు అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## మదర్ పౌల్ట్రీ పైన శిక్షణ కార్యక్రమం



**జూపాడుబంగ్లా, జూలై: 29 :(నంది పత్రిక )** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం అమ్మమ్మ ఆధ్వర్యంలో అంబమ్మ బుధవారం మదర్ పౌల్ట్రీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ అధికారి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మదర్ పౌల్ట్రీ ద్వారా నాణ్యమైన కోడి పిల్లల ఉత్పత్తి, ఆధునిక నిర్వహణ పద్ధతులు, ప్రభుత్వ పథకాల వినియోగం గురించి వివరించారు.పౌల్ట్రీ రంగంలో అధిక లాభాలు పొందాలని సూచించారు.పౌల్ట్రీ పెంపకం దారులకు పెంపకం దారులకు కోళ్ల సంరక్షణ, సమతుల్య ఆహారం అందించడం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాధాన్యత, పరిశుభ్రత పాటించే విధానాలపై తెలిపారు. రైతులకు పౌల్ట్రీ రంగంలో లాభాలు ఏకమైన సాగు విధానాలు, ఖర్చు తగ్గించే అధికారం ఆదాయం పొందే మార్గాలను తెలియజేశారు. పద్ధతులను పాటించడం ద్వారా పౌల్ట్రీ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎఫ్ పి ఓ కార్యాలయంలో ఆసక్తిగల రైతులు పేర్లు ఇవ్వాలని వారికి రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీలు కరెన్న, దన్ సింగ్, బి. నాగేశ్వరరావు, దేవపాల్, నాగేశ్వరరావు,పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ ఏకగ్రీవంగా ఎన్నిక

**జూపాడుబంగ్లా, జూలై: 29: (నంది పత్రిక)** మండల ప్రజాపరిషత్ కార్యాలయం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో వైస్ ఎంపీపీ పదవికి జి.సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీటీసీ సభ్యులంతా ఏక ఏక అభిప్రాయంతో ఆమె పేరును పదిపాదించడంతో ఎన్నికల అధికారి నాగరాజరావు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి కృషి చేస్తానన్నారు . ఎంపీటీసీ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, తర్తూర్ దేవస్థానం కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, రవికుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ సుధాకర్, మందడి దొరబాబు రెడ్డి, కేసీ కెనాల్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్ చౌదరి, టిడిపి నాయకులు కార్యకర్తలు, ఎంపీడీవో గోపికృష్ణ అధికారులు పాల్గొన్నారు.



## ప్రాచీన సంగమేశ్వరాలయంలో ఆషాడ శుక్ల పౌర్ణమి పూజలు





**కొత్తపల్లి - నంది పత్రిక :** సప్త నది సంగమతీరంలో, కృష్ణానది ఒడ్డున వెలిసిన ప్రాచీన సంగమేశ్వరాలయంలో బుధవారం ఆషాడ శుక్ల పౌర్ణమి, గురు పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు సంగమేశ్వర స్వామి కి పూజలు జరుపుకున్నారు. ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ గర్భాలయంలోని వేపదారు శివలింగం కు పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంగమేశ్వర స్వామిని ఉంచుకున్నారు. ముందుగా నది జలాలలో పుణ్య స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో వేపదారు శివలింగానికి కుంకుమార్చన, పుష్పార్చన, బిల్వార్చన, మహా మంగళహారతి వంటి విశేష పూజా క్రతువులను నిర్వహించారు. అదేవిధంగా ప్రాంగణంలోని వివిధ దేవతామూర్తుల విగ్రహాల వద్ద దీపాలను వెలిగించి భక్తులు ప్రత్యేక పూజలను జరుపుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సంగమేశ్వరాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వన్యప్రాణులను సంరక్షించుకోవడం మన బాధ్యత

**కొత్తపల్లి - నంది పత్రిక :** అటవీ ప్రాంతంలో జీవించే వన్య ప్రాణులను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని ఫారెస్ట్ సెక్షన్ అధికారులు జ్యోతి స్వరూప్, రాంబాబు లు సూచించారు. బుధవారం అంతర్జాతీయ పులి దినోత్సవం మండల కేంద్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ విద్యార్థులతో పాఠశాల నుండి బస్టాండ్ వరకు పులుల సంరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులులు గత దశాబ్ద కాలం నుంచి అంతరించిపోయే దశకు వచ్చాయని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అటవీ ప్రాంతంలో వీటిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆవాసాల నష్టం, వాతావరణ మార్పు, వేట, అక్రమ వేట వంటి అనేక కారణాలవల్ల పులుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరం పనులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని సూచించారు.



## ఉచిత సిమ్ కార్డుల పేరుతో మోసాలకు గురి కావద్దు... అపరిచితులను నమ్మవద్దు.

### ఎక్కడపడితే అక్కడ ఉచిత సిమ్ కార్డులు కొనుగోలు చేయవద్దు.
### అధికారిక టెలికాం కేంద్రాల్లోనే సిమ్ కార్డులు పొందాలి .
### ఉచిత సిమ్ కార్డులు, బహుమతులు, ఆకర్షణీయ ఆఫర్లు, ప్రభుత్వ పథకాల పేరుతో కొందరు వ్యక్తులు, సైబర్ నేరగాళ్ళు చేసే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .
### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు సిటీ నందిపత్రిక** ఉచిత సిమ్ కార్డులు, బహుమతులు లేదా ప్రభుత్వ పథకాలు, ఇతర ఆకర్షణీయ ఆఫర్ల పేరుతో కొందరు మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత, బ్యాంకు వివరాలను సేకరించి సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధి ఇప్పిస్తామని లేదా ఉచిత సిమ్ కార్డులు ఇస్తామని చెప్పి ఆధార్ నంబర్, వేలిముద్రలు, ఐరిస్ స్కాన్, ఓటీపీ , బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని హెచ్చరించారు.ప్రభుత్వ పథకాల కోసం సంబంధిత అధికారిక ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డు సచివాలయాలు, అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని, అపరిచితులు పంపే లింకులు క్లిక్ చేయవద్దని, గుర్తు తెలియని యాప్‌లను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయవద్దని సూచించారు. ఉచిత సిమ్ కార్డులు జారీ చేస్తామని చెప్పే అపరిచిత వ్యక్తులు లేదా ఏజెంట్లను నమ్మవద్దని , ఎక్కడపడితే అక్కడ లేదా అనధికారిక వ్యక్తుల వద్ద సిమ్ కార్డులు కొనుగోలు చేయవద్దని సూచించారు. సిమ్ కార్డులను టెలికాం సంస్థల అధికారిక కార్యాలయాలు లేదా గుర్తింపు విక్రయ కేంద్రాల్లో మాత్రమే పొందాలన్నారు. ఆధార్ , బయోమెట్రిక్ గోప్యమైన సమాచారాన్ని సంబంధిత అధికారిక సంస్థకు మాత్రమే అందించాలని సూచించారు. సైబర్ మోసానికి లేదా ఇతర ఆర్థిక మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం సమయం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ లో ఫిర్యాదు నమోదు చేయాలని అలాగే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# జిల్లా కలెక్టర్ ను కలిసిన జాతీయ మలేరియా నివారణ బృందం







భీమవరం బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రికపశ్చిమగోదావరి జిల్లాలో జాతీయ మలేరియా నివారణ బృందం జిల్లా లోమూడు రోజుల పర్యటన అనంతరం బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మర్యాదపూర్వకంగా కలిసి క్షేత్రస్థాయిలో వైద్య సేవలు, మలేరియా నివారణ చర్యలను పరిశీలించిన తీరును జిల్లాను మలేరియా రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించింది. ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ మలేరియా నివారణ ఉన్నత స్థాయి బృందం జూలై 27, 28, 29 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించింది. ఈ మూడు రోజుల్లో కేంద్ర బృందం సభ్యులు తణుకు, ఆకువీడు, పాలకొల్లు, నర్సాపురం మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( పి హెచ్ సి), సామాజిక ఆరోగ్య కేంద్రాలు ( సి.హెచ్.సి), ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను సందర్శించి అక్కడి ఆరోగ్య వసతులను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రయోగశాలలు (ల్యాబొరేటరీలు), ఔషధశాలలను తనిఖీ చేసి, మలేరియా నిర్ధారణ కిట్లు మరియు అవసరమైన మందుల లభ్యతపై ఆరా తీశారు. పీహెచ్‌సీలలోని అధికారిక రిజిస్టర్లను, ప్రతిరోజూ వచ్చే ఓపీ వివరాలను పరిశీలించడంతో పాటు, జ్వరం కేసుల నమోదు సరళిని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు సకాలంలో వైద్యం అందించాలని, జ్వర బాధితులందరికీ తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని స్పష్టమైన దిశా నిర్దేశం చేసింది. అలాగే స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై మలేరియా రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, వ్యాధి బారిన పడితే పాటించాల్సిన నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు. దోమల నివారణకు గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఫాగింగ్ మరియు యాంటీ లార్వా పిచికారీ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' గా పాటించి పరిసరాలను పొడిగా ఉంచుకునేలా ప్రజలను చైతన్యపరచాలని, మలేరియా రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కేంద్ర బృందం పిలుపునిచ్చింది.

ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ మలేరియా నివారణ బృందంలో డాక్టర్ అమిత్ కుమార్ మిశ్రా, డాక్టర్ లిటోల్ డిబాసిస్ మజుబార్, డాక్టర్ రియాస్ కైత పరంబాత్ లు ఉన్నారు. వారికి సహాయంగా జిల్లా నుంచి డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం రవిబాబు, జిల్లా మలేరియా అధికారి వి క్రాంతి కుమార్, ఏ ఎం ఓ వై నాగబాబు, ఎల్ టి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు ఉన్నారు..



## "ఓఆర్ఎస్ ఒక సంజీవని లాంటిది"..వైస్ ప్రిన్సిపల్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద



కర్నూలు సిటీ నందిపత్రిక ప్రపంచ ఓఆర్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 29 బుధవారం కర్నూలు మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో పర్ల గ్రామము లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఓఆర్ఎస్ (ఓరల్ రేహైడరేషన్ సొల్యూషన్ ) వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ & హెచ్ఓడీ డా. సింధియా శుభప్రద ఆధ్వర్యం లో కార్యక్రమ నోడల్ ఆఫీసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వైష్ణవి అధ్యక్షతన నిర్వహించారు. విభాగాధిపతి మాట్లాడుతూ విరేచనాల వల్ల శరీరంలో కోల్పోయే నీరు, లవణాలను భర్తీ చేయడంలో ఓఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రాణాలని సైతం కాపాడుతుందని అందుకే ఓ.ఆర్.ఎస్ సంజీవని లాంటిదన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ మెడిసిన్ ఇంటర్న్లు వైద్య విద్యార్థులు ఓఆర్ఎస్ తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి, తల్లులు, గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిపాలను కొనసాగించడం, పరిశుభ్రమైన తాగునీరు వినియోగించడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, విరేచనాలు తీవ్రమైతే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డా. వాల్మీకి శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణుక, పర్ల వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు. డా. రవి నాయక్, డా. పుష్పలత, డా. ప్రసన్న రాణి, లెక్చరర్ సురేష్, ఎస్ ఆర్ డా. ఆండ్రియల్ , పిజీలు డా. శ్రీలక్ష్మి,డా. సభా,డా. పూజ, సూపర్వైజర్లు సాయిరాం, మాధవరాజు, పార్వతమ్మ, సుభాషిని, భవాని,విభాగ, పీజీ విద్యార్థులు, ఇంటర్న్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూలు సిటీ నందిపత్రిక మానవ వనరుల అభివృద్ధి , ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బుధవారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్-స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్ కు ఘనంగా స్వాగతం.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం బ్యూరో జూలై 29 నంది పత్రిక బుధవారం ఒక్కరోజు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్-స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్ కు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఛాంబర్ వద్ద చైర్మన్ కు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు కార్యక్రమాలపై ముచ్చటించారు. అనంతరం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమకార్యక్రమాల అమలు పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీక్ష లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డి ఆర్ ఒ కె. ప్రభాకర్, భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, యం ఆర్ ఒ ఆర్. రాంబాబు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సోమశేఖర్ ఉన్నారు.

## జూలై 31న నరసాపురం మునిసిపల్ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం



భీమవరం బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో 1వ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని జూలై 31వ తేదీ (శుక్రవారం ) నరసాపురం మునిసిపల్ కార్యాలంలో ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ ,,



ఎమ్మిగనూరు నంది పత్రిక జూలై 29 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం నందు నాన్ భవిత కేంద్రంనకు సంబంధించి మండల ప్రాథమిక పాఠశాల (స్పెషల్ ) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో నాన్ భవిత విద్యా కేంద్రమునకు సంబంధించి దివ్యాంగ విద్యార్థులకు మండల విద్యాధికారి 2 రఘునాథ్ చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం అందించిన ఉచిత ఉపకరణములు అందజేశారు. ఇందులో కంటిచూపు ఉపకరణాలు ఒకరికి, చెవిటి ఉపకరణాలు ఇద్దరికీ, మానసిక వికలాంగు ల ఉపకరణములు ముగ్గురికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రఘునాథ్ 2, స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, ఉపకరణములను, వికలాంగుల తల్లిదండ్రులు వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై వివక్షత చూపకుండా ప్రశాంత వాతావరణంలో వారిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 రఘునాథ్, ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ఎండీ శ్రీనివాసులు, సిఆర్ఎంటి ఉరుకుందు, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నాగరాజు, నరసన్న, గౌతమి ప్రియదర్శిని, నాన్ భవిత కేంద్రం ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ కుమార్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాలలో పశ్చిమగోదావరి జిల్లాను అగ్రగామిగా నిలపాలి

## ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్-స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్.

## జిల్లా స్వర్ణాంధ్ర దిశగా పయనించేందుకు కృషి చేయడం జరుగుతుంది

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ జూలై 29 నంది పత్రిక విద్య, వైద్య రంగాలతో పాటు అన్ని రంగాలలో వికసిత్ పశ్చిమగోదావరి జిల్లాగా రూపుదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాలు, ప్రాజెక్టు అమలు పై వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆక్వా వ్యాపార సమస్యలు, ఆరోగ్యం, విద్య, అమృత్, జలజీవన్ మిషన్, పియం సూర్య ఘర్, వికసిత్ భారత్ ఉపాధి హామీ అంశాలపై బుధవారం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్-స్వర్ణ ఆంధ్రప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేకమైన పథకాలు, ప్రాజెక్టు అమలు పనులు పురోగతి , పనితీరును, నిర్దిష్టమైన ప్రభుత్వ పథకాలు పనితీరును, ప్రాజెక్టులు ఎంతవరకు పూర్తయ్యాయి, వాటి అమలు చేయడంలో ఏమైనా సమస్యలు, ఆలస్యం, నిధుల వినియోగం, అనుకున్న లక్ష్యాలు పూర్తయ్యాయ లేదా వంటి పలు అంశాల పై జిల్లా అధికారులతో శాఖల వారిగా సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ

మత్స్య శాఖ జిల్లాలో 83,722 ఎకరాలలో చేపలు 47,714 ఎకరాల విస్తీర్ణంలో రొయ్యలు సాగు చేయటం జరుగుతుందని అన్నారు. 2024 - 25 సంవత్సరానికి 20,330 కోట్ల రూపాయల జివిఎ తో 8.05 లక్షల మెట్రిక్ టన్నులు, 2025-16 సంవత్సరములో 24,345 కోట్ల రూపాయల జి. వి.ఎ తో 9.64 లక్షల మెట్రిక్ టన్నుల చేపలు, రొయ్యలు ఉత్పత్తిని సాధించిందని అన్నారు. ఆక్వారంగానికి ఎదురయ్యే సమస్యలను వివరించేందుకుగాను ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికల ద్వారా ముందుకు వెళుతుందని అన్నారు. అత్యుత్తమమైన మానవ వనరులుగా రూపొందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. చేపలు, రొయ్యలు ఎగుమతి దారులు తమ సంస్థలను తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లాలో 1 జిల్లా ఆస్పత్రి, 4 ఏరియా ఆసుపత్రులు, 3 సిహెచ్ సిలు, 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 535 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, 4 ఈఎస్ఐ డిస్పెన్సరీలు, 12 ఆయుష్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో తాడేపల్లిగూడెం 22బెడ్స్, తణుకు 15 బెడ్స్, భీమవరం 10 బెడ్స్, ఆకివీడు మండలాలలో డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. జిల్లాలో 19 నుండి 40 సంవత్సరాల వయసు వారికి ముఖ్యంగా ఐదు నుండి 19 సంవత్సరాల వారికి, గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్యం అందించి మందులు పంపిణీ చేస్తూ "అనీమియా ముక్త్ భారత్" పథకం అమలుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం కింద జిల్లాలో ప్రతి 15 రోజులకు ఒకసారి ముందస్తు కాన్పులను తగ్గించడానికి స్కాన్లు, రక్త పరీక్షలు చేయటం జరుగుతుందని అన్నారు. ప్రతినెల 9 నుండి 10వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో గైనకాలజిస్ట్ విభాగం ద్వారా గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు, సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2025-26 సంవత్సరానికి నూరు శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయని అన్నారు. గత సంవత్సరం 1 ఏప్రిల్ 2025 నుంచి 2026 మార్చి 31 వరకు మరియు 2026-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆసుపత్రులలో జన్మించిన శిశులకు సంబంధించి గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం కోసం జనని సురక్ష యోజన ద్వారా 700 రూపాయలు, సుఖీభవ ద్వారా 300 రూపాయలు వెరసి మొత్తం వెయ్యి రూపాయలు చొప్పున ఇప్పటివరకు లబ్ధిదారులకు అందించడం జరిగిందని అన్నారు. పౌష్టికాహారం ద్వారా వ్యాధి నిరోధక శక్తి, వ్యాక్సిన్ కొరకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, వంటి ప్రాంతాలలో మొబైల్ ఐసిటిఎస్ ద్వారా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్స, నిక్షయ్ ద్వారా సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. టీబి చికిత్స సక్సెస్ రేట్ 97% గా ఉందని అన్నారు. పిల్లలు, గర్భిణీలకు ఉచిత టీకాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించిన బాలింతలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 3257 రకాల వైద్య చికిత్సలకు ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కరికి 5 లక్షల వరకు ఉచిత చికిత్స అందజేయడం జరుగుతుందని అన్నారు. గోల్డెన్ అవర్ సమయంలో రోడ్డు ప్రమాద బాధితులకు మొదటి ఏడు రోజులలో 1,50,000 రూపాయల వరకు ఉచిత అత్యవసర చికిత్స నిమిత్తం అందజేయటం జరుగుతున్నదని అన్నారు. పాఠశాల విద్యాశాఖ కు సంబంధించి జిల్లాలో 1218 ప్రాథమిక పాఠశాలలు, 275 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 550 హైస్కూల్స్, 102 జూనియర్ కళాశాలలు, 26 డిగ్రీ కళాశాలలు, 18 ఐ టి ఐ లు, 8 పాలిటెక్నిక్, 9 ఇంజినీరింగ్ కళాశాలలు, 1 నిట్, 1 ఉద్యాన విశ్వవిద్యాలయం ఉన్నాయని అన్నారు. జిల్లాలో 1379 పాఠశాలలో 86,412 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించడం జరుగుతుందని అన్నారు. మూడు నుంచి 8 సంవత్సరాల పిల్లలకు ప్రాథమిక చదవడం, రాయడం గణిత నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతున్నదని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా జిల్లాలో88,951 మంది బాల బాలికలకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బెల్టు, షూ వంటి 9 వస్తువులతో కూడిన స్టూడెంట్ కిట్టులను ప్రతి పాఠశాలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో తల్లికి వందనం పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారులకు తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. మధ్యాహ్న భోజనం అమలుతీరును అధికారులు తరచూ తనిఖీ చేస్తున్నారా అని ప్రశ్నించారు. జిల్లాలో ఎక్కడ డ్రాప్ అవుట్స్ లేకుండా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలలో వృత్తి విద్య కోర్సులను అభ్యసించడం వలన ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి అని అన్నారు. అమృత పథకం అమలుపై జిల్లాలోని భీమవరం తాడేపల్లిగూడెం తణుకు పాలకొల్లు నరసాపురం ఆకివీడు నిడదవోలు మునిసిపాలిటీలలో తాగునీటి సరఫరా మెరుగుదల, మురుగునీటి నిర్వహణ, చెరువుల పునరుజ్జీవనం కొరకు 8 ప్రధాన పనులకు గాను 246 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జలజీవన్ మిషన్ కు సంబంధించి జిల్లాలో ప్రతి గ్రామీణ ఇంటికి నాలా కనెక్షన్ అందించడం పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇప్పటివరకు 3,09,839 నీటి కనెక్షన్లను అందించడం జరిగిందని అన్నారు. భీమవరం పట్టణంలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా సమృద్ధిగా జరుగుతున్నదని, రాబోయే కాలానికి ముందస్తుగా స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలు గూర్చి జిల్లాలో 318 గ్రామాలలో నూరు శాతం విద్యుద్దీకరణ సరఫరా చేయటం జరిగిందని అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ గృహాల సోలారైజేషన్ క్రింద 22,855 మంది వినియోగదారులకు ప్రతిపాదించగా 6,271 మంది లబ్ధిదారులకు ఇన్స్టాలేషన్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సమీక్ష సమావేశం సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు ప్రగతి గురించి కమిటీ చైర్మన్ లంకా దినకర్ కు శాఖల వారీగా వివరించారు. వచ్చే సమావేశం నాటికి జిల్లాలో పథకాల అమలు ప్రగతి, కార్యాచరణ ప్రణాళిక పై మరింత దృష్టి కేంద్రీకరించి జిల్లా స్వర్ణాంధ్ర దిశగా పయనించేందుకు కృషి చేయడం జరుగుతుంది అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డి ఆర్ ఒ కె. ప్రభాకర్, భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిపిఓ శివ పార్వతి తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి,,,,,

### గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న,,,,,,





ఎమ్మిగనూరు నంది పత్రిక జూలై 29 ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో కనక వీడు గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్న గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ, గ్రామంలో సిసి రోడ్లు కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు వచ్చిన తర్వాత అభివృద్ధి చేసి చూపిచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డీలర్ మునిస్వామి, దుబ్బన్న, నరసింహులు, మనకన్నా, మోజెస్, అశోక్ ,దేవదాస్ పురుషోత్తం, రమేష్, లక్ష్మన్న, ఈరన్న తదితరులు పాల్గొన్నారు





## రేపు ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన

ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లుల పడటంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.

విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రధానంగా పోలవరం, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని అంచనా వేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com